Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 198 పేజీలు 8 వెల : 5 శనివారం 07 ఫిబ్రవరి 2026






Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 198 | పేజీలు 8 | వెల : 5 | శనివారం 07 ఫిబ్రవరి 2026






2లో..

## నెయ్యి కల్తీపై నాలుగు నివేదికలు

కల్తీ రిక్రూట్‌మెంటును చేసిన జగన్

హోంమత్రి అనిత ఎద్దేవా



2లో..

## హడలెత్తిస్తున్న పెద్దపులి సంచారం

రంగంలోకి దిగిన అటవీశాఖ

పట్టుకునేందుకు ఆపరేషన్ టైగర్



2లో..

## టిటిడి ఇవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు

శ్రీవారిని దర్శించుకున్నాక వేదాశీర్వచనం



2లో..

# తప్పులను ఎత్తి చూపితే దాడులు చేస్తారా?

పక్కా ప్రణాళికతో పోలీసుల సమక్షంలో

జోగి ఇంటిపై దాడి

ఇల్లు తగులబడితే ఇంట్లో వారి పరిస్థితి ఏమిటి

వచ్చేది మా ప్రభుత్వమే..అందరి లెక్కలు తేలుస్తా

జోగి రమేశ్ కుటుంబానికి జగన్ పరామర్శ

కూటమి ప్రభుత్వ తీరుపై పోరాడుతామని వెల్లడి

## హిందూ ధర్మంపై దాడి జరిగితే హిందువులంతా గొంతెత్తాలి: పవన్



అమరావతి: మన హిందూ ధర్మాన్ని మనమే రక్షించుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ప్రతి భక్తుడికీ ధర్మాన్ని కాపాడే బాధ్యత ఉందని 'ఎక్స్'లో పోస్టు చేశారు."దేవుళ్లను ఎవరైనా అవమానిస్తే హిందువులు వ్యక్తిగతంగానే బాధపడతారు. ఎవరు చేసిన కర్మ వారే అనుభవిస్తారని భావిస్తారు. హిందువుల్లో ఈ ఉదాసీన వైఖరి మారాలి. కుల, ప్రాంత, భాష విభేదాలున్నా హిందూ ధర్మం ఒక్కటే. హిందూ ధర్మంపై దాడి జరిగితే హిందువులంతా గొంతెత్తాలి. మన ధర్మాన్ని మనమే రక్షించుకోవాలి. హిందూ ధర్మాన్ని కాపాడుకోవడం ఎవరికీ వ్యతిరేకం కాదు" అని పవన్ సంచలన ట్వీట్ చేశారు.

## హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు




2లో..



## ఎన్‌కౌంటర్‌లో కామారెడ్డి మావోయిస్ట్ మృతి

నాగపూర్:మహారాష్ట్రలోని గడ్చిరోలిలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. భమ్రాగఢ్ తాలూకా ఫడేవా అటవీప్రాంతంలో గురువారం నుంచి భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. నిన్న ముగ్గురు మావోయిస్టులు మృతి చెందగా, ఇవాళ మరో నలుగురి మృతదేహాలను గుర్తించారు. మృతుల్లో గడ్చిరోలి డివిజన్ కమిటీ ముఖ్య నేత ప్రభాకర్ ఉన్నట్టు గుర్తించారు. అతడి స్వస్థలం తెలంగాణలోని కామారెడ్డి.

మావోయిస్టు ప్రభాకర్‌పై రూ.50లక్షల రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు. ఎదురుకాల్పుల్లో ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తో సహా పలు ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.



ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎవరైనా మీ భూమిపై కన్నేస్తే జైలుకి వెళ్తారని స్పష్టం చేశారు. ఏ ఒక్క తప్పు ఉన్నా ఆ పట్టాదారు పుస్తకం చించేసి.. సరి చేసి ఇంకో పుస్తకం ఇస్తామని వివరించారు. లంచాల వ్యవస్థకు స్వస్తి చెప్పాలని ఉద్దేశ్యంతో ఈ విధానాన్ని తీసుకుని వచ్చామన్నారు. మీకు కాల్ చేసి.. వివరాలు తీసుకుని మార్పులు చేస్తున్నామని తెలిపారు.



# భూములపై రైతులకే హక్కులు కల్పించాం

ట్యాంపరింగ్ చేయకుండా రికార్డులన్నీ భద్రం

క్యూ ఆర్ కోడ్‌తో వివరాలు చూసుకునే వీలు

లంచాల వ్యవస్థకు చరమగీతం

పాడేలా భూ హక్కు పత్రాలు

ఎవరు ట్యాంపర్ చేసినా జైలుకు పంపిస్తాం

కలుగొట్లల్లో 'మీ భూమి-మీ హక్కు'

కార్యక్రమంలో చంద్రబాబు

కర్నూలు: భూమిపై ఇతరులెవరూ కన్నేయకుండా ప్రజలకు సర్వహక్కులు కల్పించామని సీఎం చంద్రబాబు తెలిపారు. గతంలో భూ సమస్యల ఫిర్యాదులు ఇబ్బడిముబ్బడిగా వచ్చాయి. ఇప్పుడు భూమిని ఇతరుల పేరుపైకి మారిస్తే వెంటనే తెలుస్తుంది. క్యూఆర్ కోడ్‌తో మీ ఫోన్‌లోనే మీరు చూసుకోవచ్చు. మీ రికార్డులన్నీ కంప్యూటర్‌లో భద్రంగా ఉంటాయి. భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాం అని చంద్రబాబు అన్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్లలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. లంచాల వ్యవస్థకు స్వస్తి చెప్పాలనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. రాజముద్రతో పట్టాదారు పాస్‌బుక్‌లు ఇస్తున్నాం. వీటిని ఎవరైనా ట్యాంపర్ చేస్తే నేరుగా జైలుకే పంపిస్తాం. అలాంటి వారిని వదిలిపెట్టేది లేదు.

జీవితంలో ఎవరూ మీ భూమి మీద కన్ను వేయకుండా రక్షణ కల్పిస్తున్నట్లు ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. తాను నాలుగో సారి ముఖ్యమంత్రిని అయ్యానని.. ఇప్పటి వరకు తన జీవితంలో ఇన్ని భూ సమస్యలు గతంలో ఎప్పుడూ చూడలేదని తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతు కరోనా సమయంలో సైతం పని చేశారని గుర్తు చేశారు. ఏపీలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్నది తన సంకల్పమని స్పష్టం చేశారు. టెక్నాలజీకి అనుగుణంగా మార్చుకుంటూ వెళ్లాల్సి ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు చంద్రబాబు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్, పరిశ్రమలతో రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతోందని పేర్కొన్నారు. ఓర్వకల్లును తాను అభివృద్ధి చేస్తే.. వాళ్లు సర్వనాశనం చేశారన్నారు.

## నెయ్యి కల్తీపై నాలుగు నివేదికలు

అమరావతి: రాష్ట్రంలో కల్తీ రిక్రూట్‌మెంట్ బోర్డును జగన్ స్థాపించారని హోం మంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా చేశారు. కల్తీ పాలనతో మహాపాపం చేసి ఎదురుదాడి చేయడానికి సిగ్గనిపించట్లేదా అని ప్రశ్నించారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని ఒకటి కాదు రెండు కాదు నాలుగు నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు. అందులో సీఎఫ్‌టీఆర్‌ఐ నివేదిక 2022లో వైకాపా హయాంలో వచ్చిందే అన్నారు. సీఎఫ్‌టీఆర్‌ఐతో పాటు ఎన్‌డీడీబీ, ఎన్‌డీఆర్‌ఐ, సిట్ నివేదికలు అన్నీ కల్తీని ధ్రువీకరించాయని స్పష్టం చేశారు. జంతు కొవ్వు అవశేషాలు నిర్ధారించే సామర్థ్యం తమ వద్ద లేదని మాత్రమే ఎన్‌డీఆర్‌ఐ చెబితే.. దానిని పట్టుకుని జంతుకొవ్వు లేదని ప్రచారం చేసుకుంటారా అని మండిపడ్డారు. లడ్డూలో కల్తీ జరగలేదనటానికి తాడేపల్లి ప్యాలెస్‌లో ముద్రించే సాక్షి కరపత్రం కాకుండా మరేదైనా నివేదిక వైకాపా వద్ద ఉందా అని ప్రశ్నించారు. టాయిలెట్ క్లీనింగ్‌కు వాడే 'లబ్సా' అనే రసాయనం వాడి మహా అపచారానికి ఒడిగట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాయ్ హత్యకు ముందు ఎలాంటి మైండ్ గేమ్ ఆడారో.. కల్తీ నెయ్యి వ్యవహారంలోనూ అలాంటి మైండ్ గేమ్ ఆడుతున్నారని ధ్వజమెత్తారు. హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న ఇలాంటి వారిని రాజకీయాల్లో లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని హోం మంత్రి అన్నారు. ఇంత జరిగినా కనీసం పాశ్చాత్తాపం ప్రకటించడం లేదన్నారు. ఎదురుదాడితో ఏం సాధిస్తారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఈ వ్యవహారాన్ని తొక్కిపెట్టి, భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని, ఇది క్షమించరాని మహా పాపం అని ఆమె అభివర్ణించారు. దేవుడితో చెలగాటమాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

## హడలెత్తిస్తున్న పెద్దపులి సంచారం

రాజమండ్రి: రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో పులి సంచారం కలకలం రేపుతోంది. రాజానగరం మండలం జి.ఎర్రంపాలెం కృష్ణయ్య కాలనీ సమీపంలోని పొలాల్లో పులి తిరుగుతున్నట్లు సమాచారం రావడంతో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. గత ఆరు రోజులుగా పులి దాడుల్లో పశువులు మృతిచెందడంతో, ప్రజల భద్రత దృష్ట్యా అటవీ శాఖ 'ఆపరేషన్ టైగర్'ను ముమ్మరంగా కొనసాగిస్తోంది. ఈ రెస్క్యూ ఆపరేషన్‌ను కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ మూర్తి నేతృత్వంలో నిర్వహిస్తున్నారు. పులి జాడను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. అటవీ శాఖకు చెందిన అనుభవజ్ఞులైన సిబ్బంది పొలాలు, అటవీ ప్రాంతాలు, పశువుల దాడులు జరిగిన ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చేపడుతున్నారు.రాజమండ్రి పరిసరాల్లో కొనసాగుతున్న ఈ ఆపరేషన్‌పై స్థానికంగా ఉత్కంఠ నెలకొంది. అత్యాధునిక సాంకేతికత, నిపుణుల బృందం, అటవీ శాఖ సమన్వయంతో పులిని త్వరలోనే పట్టుకుంటామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సహకారంతో ఈ రెస్క్యూ ఆపరేషన్‌ను విజయవంతం చేస్తామని తెలిపారు. పులి రెస్క్యూ ఆపరేషన్‌ను మరింత పటిష్టంగా నిర్వహించేందుకు పూణెళి నుంచి ఐదుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక నిపుణుల బృందం రాజమండ్రికి చేరుకుంది. ఈ బృందం నిన్న(గురువారం) రాత్రి 8:30 గంటల నుంచి అధికారికంగా టైగర్ ఆపరేషన్‌ను ప్రారంభించింది. అడవి జంతువుల పట్టివేతలో అనుభవం కలిగిన ఈ బృందం అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. పులి కదలికలను గుర్తించేందుకు అటవీ శాఖ అధికారులు.. కీలక ప్రాంతాల్లో 25 ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. పులి వెళ్లే అవకాశమున్న దారులు, పశువుల దాడులు జరిగిన ప్రాంతాలు, నీటి వనరుల సమీపంలో ఈ కెమెరాలను అమర్చారు. వీటివల్ల పులి ఎక్కడ తిరుగుతుందో స్పష్టమైన సమాచారం లభించనుంది.పులి కదలికలను తక్షణమే గుర్తించేందుకు పది 4ఉ కెమెరాలను వినియోగిస్తున్నారు. ఈ కెమెరాలను నేరుగా అధికారుల ఫోన్లకు అనుసంధానం చేశారు. దీంతో పులి కదలికలు నమోదైన వెంటనే సిబ్బందికి అలర్ట్ మెసెజ్ వస్తోంది. ఇది రెస్క్యూ ఆపరేషన్‌ను వేగవంతం చేయడంలో కీలకంగా మారింది.

## ఇస్లామబాద్‌లో ఆత్మాహుతి దాడి

**సుమారు 25మంది దుర్మరణం**

ఇస్లామాబాద్ పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో భారీ పేలుడు సంభవించింది. షెహజాద్ టౌన్ ఏరియా టేర్లాయి ఇమామ్ బారగాహ్ వద్ద జరిగిన ఈ పేలుడులో సుమారు 25మంది మరణించగా.. 80 మందికి పైగా గాయపడినట్టు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు చెబుతున్నారు. ఇది ఆత్మాహుతి బాంబర్ దాడిగా అనుమానిస్తున్నారు. సమాచారం తెలిసిన వెంటనే పెద్దఎత్తున భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని తక్షణ సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు తరలిస్తున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శుక్రవారం నాడు ప్రార్థనల అనంతరం ఈ ఆత్మాహుతి దాడి జరిగినట్టు చెబుతున్నారు. ఇది బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) పనిగా అనుమానిస్తున్నారు. దాడి నేపథ్యంలో ఇస్లామాబాద్‌లో అత్యవసర పరిస్థితిని అధికారులు ప్రకటించారు. గత మూడు నెలల్లో ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడులు జరగడం ఇది రెండోసారి. గతేడాది నవంబర్‌లో ఇస్లామాబాద్ జిల్లా జ్యుడిషియల్ కాంప్లెక్స్ వద్ద జరిగిన ఆత్మాహుతి దాడిలో 12 మంది మరణించగా.. 27 మంది గాయపడ్డారు.

## టిటిడి ఇవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు

తిరుమల:తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా సీఎంవో ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం సతీసమేతంగా భూవరాహ స్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి వెళ్లిన ఆయన.. రంగనాయకుల మండపంలో ఇన్‌ఛార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి భక్తుడిగా ఎంతో మందికి సేవచేసే భాగ్యం దక్కిందన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం, భక్తుల నమ్మకాన్ని నిలబెడతానని స్పష్టం చేశారు. టీటీడీ బోర్డు, అధికారులతో పాటు అందరి సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండేలా పరిపాలన కొనసాగిస్తానని చెప్పారు. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాదం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం.. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఎంవో ముఖ్య కార్యదర్శిగా ఉంటూనే టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవో బాధ్యతలనూ రవిచంద్ర నిర్వర్తించనున్నారు .

# హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు



హైదరాబాద్: హైదరాబాదు నగరాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల వ్యవధిలోనే 20వేల కోట్లు కేటాయించాం, ఇందులో అనేక పనులు పూర్తికాగా మరికొన్ని పనులు ప్రగతిలో ఉన్నాయని, ఈ తరహాలో హైదరాబాదు నగర అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. శుక్రవారం హైటెక్స్ లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. జిహెచ్ఎంసి పరిధిలో 1950.52 కోట్లు, మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పరిధిలో 12,500 కోట్లు, నగర పరిధిలో 4,3365 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. హైదరాబాదు నగరం పెట్టుబడులు, ప్రతిభ, జీవన ప్రమాణాల్లో నాణ్యత విషయంలో దేశంలోని నగరాలతోనే మాత్రమే కాదు ప్రపంచంలోని అగ్ర నగరాలతో హైదరాబాద్ మహానగరం పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. హైదరాబాద్ మహానగరం చుట్టుపక్కల ఉన్న 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం ఓ చారిత్రాత్మక నిర్ణయమని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ఈ గొప్ప నిర్ణయం ద్వారా నగరంలోని పౌరులకు ఒకే విధమైన పౌర సేవలు, సమగ్ర ప్రణాళిక, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఒకే అభివృద్ధి దృక్పథం సాధ్యం అయ్యాయి అన్నారు. ఈ రోజు హైదరాబాద్ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, పెట్టుబడులకు అనుకూలమైన నగరాలలో ఒకటిగా నిలుస్తోంది. ఇది యాదృచ్ఛికంగా జరిగినది కాదు. దశాబ్దాల పాటు సాగిన సంస్థాగత నిర్మాణం, ప్రజాస్వామ్య పాలన, మరియు సమగ్ర అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం నిబద్ధత ఫలితమే ఇది అన్నారు. ఈ రోజు మన అభివృద్ధి గతంలోని దూరదృష్టి గల నాయకత్వం వేసిన బలమైన పునాదులపై నిలబడి ఉంది, ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతాయుత పాలన, ప్రజాకేంద్రిత పాలనపై పెట్టిన దృష్టి ఈ పునాదులను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. నగరాభివృద్ధి అనేది న్యాయమైనది, సమతుల్యమైనది, అందరికీ అందుబాటులో ఉండాలనే మా నమ్మకాన్ని మున్సిపాలిటీల విలీనం ప్రతిబింబిస్తుంది అన్నారు. ÷-రజలు ఎక్కడ నివసిస్తున్నారనే అంశంతో సంబంధం లేకుండా ఈ రోజు హైదరాబాద్‌ను విడివిడిగా ఉన్న సంపన్న ప్రాంతాల సమాహారంగా కాదు, ఒకటిగా అనుసంధానమైన, సమగ్రంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంగా తీర్చిదిద్దుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం కింద, 7,032 కోట్లకు పైగా పెట్టుబడితో 45 ప్రధాన ఫ్లై ఓవర్లు, అండర్‌పాసులు మరియు 10 రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను అమలు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు. అభివృద్ధి నగరమంతటా సమతుల్యంగా సాగుతోంది అన్నారు. హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ పరిసరాల్లోని ప్రాజెక్టులు ట్రాఫిక్ రద్దీని రూ. 1090 కోట్లు వెచ్చించి నియంత్రణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పడమటి కారిడార్‌లో ఎఐఎ÷ు మరియు ఖాజాగూడ వద్ద రూ.837 కోట్లతో మల్టీలెవల్ ÷÷-లఓల్గ÷వర్లు నాలెడ్జ్ ఎకానమీకి తోడ్పడుతున్నాయి, మరో 70 కోట్లతో వెస్ట్రన్ సిటీలో ప్రధాన రోడ్ల విస్తరణ పనులు జరుగు తున్నాయని తెలిపారు. ఉత్తర భాగంలో ఆర్మీ ఆర్డినెన్స్ సెంటర్ సమీపంలోని ప్రత్యామ్నాయ రహదారి నెట్‌వర్క్‌లు ఏళ్లనాటి ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు రూ.960 కోట్లతో పనులు చేపట్టినట్లు వివరించారు. తూర్పు హైదరాబాద్‌లో టీకేఆర్ కాలేజ్, గాయత్రి నగర్, మండమల్లమ్మ జంక్షన్ వద్ద ÷÷-లఓల్గ÷వర్లు కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు రూ 416 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు.దక్షిణ భాగంలో, వేగంగా విస్తరిస్తున్న పట్టణాభివృద్ధికి రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను రూ .863 కోట్లతో చేపట్టినట్టు వివరించారు. ఇది నగరమంతటా జరుగుతున్న సమిష్టి ప్రయత్నం. ఏ ప్రాంతాన్నీ నిర్లక్ష్యం చేయడం లేదు. ఏ సముదాయాన్నీ మరిచిపోవడం లేదు అని తెలిపారు. ఈ పెట్టుబడులు ప్రయాణ సమయాన్ని తగ్గిస్తున్నాయి, లాజిస్టిక్స్‌ను మెరుగుపరుస్తున్నాయి, ఆర్థిక కార్యకలాపాలను బలోపేతం చేస్తున్నాయి, భూవిలువలను పెంచుతున్నాయి. అంతకన్నా ముఖ్యంగా విద్యార్థులు, కార్మికులు, వ్యాపారవేత్తలు, కుటుంబాలు వంటి సాధారణ ప్రజల రోజువారీ జీవితాన్ని మెరుగుపరుస్తున్నాయి అన్నారు.తెలంగాణ రైజింగ్ విజన్ 2047 కింద, రాష్ట్ర అభివృద్ధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమిని కేంద్రంగా ఉంచుతోందనీ తెలిపారు. ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం, సమాన అవకాశాలతో పాటు సాగాలన్న ప్రజా ప్రభుత్వం దీర్ఘకాలిక విశ్వాసానికి ఇది ప్రతిబింబం అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు ఉపాధి, ఆవిష్కరణలు, గ్లోబల్ పెట్టుబడుల ప్రధాన ఇంజిన్‌గా కొనసాగుతుంది, అదే సమయంలో అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా చూస్తుంది అని భరోసా ఇచ్చారు. అందుకే 2047 వరకు దృష్టిలో ఉంచుకుని, వరదల భద్రత, వాతావరణ అనుకూలత కోసం ప్రత్యేకంగా లోతట్టు, వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగపడేల సమగ్ర స్టార్మ్ వాటర్ మాస్టర్ ఎ÷-లాన్‌ను సిద్ధం చేస్తున్నాం అన్నారు.దీర్ఘకాలిక ప్రణాళికలు, సంస్థాగత బలోపేతం, స్థిరమైన అభివృద్ధిపై మా ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నాయి అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్ ఇతర భారతీయ నగరాలతో మాత్రమే కాదు పెట్టుబడులు, ప్రతిభ, జీవన నాణ్యత కోసం ప్రపంచంలోని అగ్ర నగరాలతో పోటీపడుతోంది అన్నారు. పోటీలో విజయం సాధించాలంటే మూలధనం, సాంకేతికతతో పాటు ప్రజాసంస్థలపై నమ్మకం, సామాజిక సౌహార్దం, రాజకీయ స్థిరత్వం కూడా అవసరం, అదంతా అందించడానికి మా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలోనే అత్యంత నివసించదగిన, పెట్టుబడులకు అనుకూలమైన, మంచి పాలనతో కూడిన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల మార్గనిర్దేశరలో కలిసి హైదరాబాద్‌ను నిజంగా ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుదాం అని డిప్యూటీ సీఎం పునరుద్ఘాటించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సదాసిద్ధంగా ఉంది, మున్సిపాలిటీ ఎన్నికల బిజీ ఉన్నప్పటికీ తనతో పాటు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సైతం ఈ సమావేశానికి హాజరు అయ్యాము అంటే ఈ రంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న ఆసక్తి ఎలాంటిదో స్పష్టం అవుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

# ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ



న్యూఢిల్లీ: తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో తాజాగా జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు.
అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ అమలు చేయలేదని మహేశ్వర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన దాఖలు చేసిన ఈ ధిక్కరణ పిటిషన్‌ను కూడా ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మూడు వారాల గడువులోగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. కోర్టు పర్యవేక్షణలో ఉన్న ఈ కేసు తెలంగాణ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# తప్పలను ఎత్తి చూపితే దాడులు చేస్తారా?



విజయవాడ: ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపితే.. ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?.. తగలబెడతారా..? అంటూ వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ ఫైర్ అయ్యారు.. జోగి రమేష్ ఇల్లు మొత్తం చిన్నాభిన్నం అయ్యింది.. పక్కనే ఉన్న కరెంట్ ప్లగ్స్ అంటుకుని ఉంటే ఇంట్లో ఉన్న వాళ్ళ నాన్న పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.. బీసీ నాయకుడి వాయిస్ అణగదొక్కాలని ఇలా చేయటం న్యాయమా..? అని ఆవేదన వ్యక్తం చేశారు.. రమేష్ ఇంటిపై 5 గంటలకు దాడి జరిగితే పోలీసులు, టీడీపీ నేతలు పథక రచన చేశారు.. పోలీసులు, టీడీపీ నేతలతో కలసి ప్లాన్ చేసి దాడి చేశారని విమర్శించారు.. మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటికి వెళ్లి.. దాడి జరిగిన ఆ ఇంటిని పరిశీలించిన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. ఆ కుటుంబాన్ని పరామర్శించారు.. దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.. వారికి ధైర్యాన్ని చెప్పారు.. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ నేతలు పోలీసులను వెంటబెట్టుకుని వచ్చి దాడి చేసిన వీడియో ఫుటేజ్ లు కూడా ఉన్నాయన్న ఆయన.. పోలీసుల సమక్షంలోనే నిప్పు పెట్టారు.. దాడి చేసిన టీడీపీ నేతలు మొత్తం చంద్రబాబు, లోకేష్ కి అత్యంత సన్నిహితులే అని తెలిపారు..కళ్లు మూసుకుని తెరిస్తే రెండేళ్లు గడిచాయి.. మరో మూడేళ్లు కళ్లు మూసుకుంటే వచ్చేది మన ప్రభుత్వమే..మనం నాగరిక ప్రపంచంలో ఉన్నామా..? జంగిల్ రాజ్ లో ఉన్నామా..? అనటానికి ఇదో ఉదాహరణగా పేర్కొన్నారు వైఎస్ జగన్.. జోగి రమేష్ ఆయన మీద పెట్టిన అక్రమ కేసులో విచారణకు హాజరయ్యేందుకు వెళ్లిన సమయంలో దాడి చేశారు.. లోకల్ పోలీసులతో పాటు సీపీ ఫోన్ కూడా ఎత్తలేదు.. అంబటి రాంబాబు ఇంటి దగ్గర దహనకాండ సమయంలో కూడా పోలీసులు ఇలాగే చేశారు.. పోలీసుల సమక్షంలోనే అక్కడ కూడా దాడి జరిగిందన్నారు.. జోగి రమేష్ ఇంటిపై పెట్రోల్ బాంబులు, యాసిడ్ బాటిళ్లతో దాడులు చేయడం కూటమి ప్రభుత్వం అరాచక పాలనకు నిదర్శనమంటూ మండిపడ్డారు.. గుంటూరులో అంబటి రాంబాబు.. ఇక్కడ జోగి రమేష్ ఇంటిని ధ్వంసం చేశారు. అంబటి రాంబాబు ఇంట్లోకి చొరబడ్డారు.. విధ్వంసం సృష్టించారు. అంబటి కుటుంబ సభ్యులపై దుర్భాషలాడారు. అంబటి ఆఫీస్‌ను కూడా తగలబెట్టారు. అంబటి ఇంట్లో, ఆఫీస్‌లో జరిగిన జంగిల్ రాజ్‌ను.. జోగి రమేష్ విషయంలో కూడా కొనసాగించారని ఆవేదన వ్యక్తం చేశారు.. వచ్చేది మన ప్రభుత్వమే.. జగన్ 2.0లో అందరి లెక్కలు తేలుస్తామని హెచ్చరించారు.. మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై జరిగిన దాడిన తీవ్రంగా ఖండించిన ఆయన.. జోగి రమేష్ ఇల్లు మొత్తం చిన్నాభిన్నం అయ్యింది. స్థానిక పోలీసులు, టీడీపీ నేతలు కలిసి ప్లాన్ చేసి దాడి చేశారు. దాడి సమయంలో, పోలీసులు సమక్షంలోనే నిప్పులు పెట్టారు.జోగి రమేష్ విచారణ కోసం హాజరైన సమయంలోనే ఈ దాడి జరిగింది. స్థానిక పోలీసులు మరియు సీపీ ఫోన్ కూడా అందుకోలేదు. ఇటువంటి పరిస్థితి అంబటి రాంబాబు ఇంటి దగ్గర జరిగిన దహనకాండ సమయంలో కూడా కనిపించిందన్నారు వైఎస్ జగన్.. హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు ప్రతి సమస్యను తీసుకెళ్తాం.. జోగి రమేష్‌పై ఇప్పటి వరకు 12 అక్రమ కేసులు నమోదయ్యాయి. కల్తీ మద్యం కేసులో ఆయనను జైల్లో కూడా పెట్టారు. వైఎస్ జగన్ చెప్పినట్లే, పోలీసులు మరియు వర్గాల సహకారంతో ఆయనపై రాజకీయ భయం, న్యాయ హరాస్మెంట్ కొనసాగుతోంది. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు దోషులను బోన్‌లో నిలబెడతామని హెచ్చరించారు వైఎస్ జగన్..

## మొదటి పేజి తరువాయి

### కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బతుకుల బాగుపడతాయి

చేస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఆ హామీని నెరవేర్చారని చెప్పారు. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి రెండేళ్లు గడిచినా ఇవ్వడం లేదని విమర్శించారు. ఏపీలో చంద్రబాబు రూ.4000 ఇస్తానని చెప్పి ఇస్తున్నాడు కదా? మరి ఇక్కడ రేవంత్ రెడ్డికి ఎందుకు చేతులు రావడం లేదు..? అని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడని హరీష్‌రావు విమర్శించారు. ఈ 24 నెలల్లో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.60,000 చొప్పున బాకీ పడిందని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మకు ప్రతి మహిళకు చీర ఇచ్చేదని, రేవంత్ రెడ్డి వచ్చాక చీర లేదు, గాజులు లేవని చెప్పారు. ఏదో గ్రూపులో ఉన్న కొద్దిమందికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడని అన్నారు. ఫ్రీ బస్సు అని చెప్పి మగవాళ్లకు టికెట్ రేట్ డబుల్ చేశాడని తెలిపారు. ఆడోళ్ళకు సీటు దొరక్క తిప్పలు పడుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి వచ్చాక 5 పంటలు వస్తే.. రెండింటికి ఇచ్చి మూడింటికి రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు. నాటేసిన వాళ్లకే రైతుబంధు ఇస్తా, శాటిలైట్‌లో చూసి ఇస్తా అని కొత్త నిబంధనలు పెట్టి రైతులను గోస పెడుతున్నాడని రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు మండిపడ్డారు. దేవుడి మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఏ ఊర్లో చూసినా సగం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో మీరు కారు గుర్తుకు ఓటు గుద్దితే.. రేవంత్ రెడ్డికి గూబ గుయ్యిమనాలె అని పిలుపునిచ్చారు. అప్పుడే భయపడి హామీలైనా అమలు చేస్తాడని అన్నారు. ఓటుకు 5 వేలు ఇస్తామంటారని, అవి తీసుకొని మోసపోవద్దని హెచ్చరించారు. మహిళలకు రావాల్సిన రూ.60,000, అవ్వ తాతలకు రూ.4000 పెన్షన్ రావాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు. అవ్వతాతలు పెన్షన్ అడిగితే లాగుల తొండలు ఇడిసిపెడతా అంటాడని, మహిళలు హామీల గురించి అడిగితే మెడలో పేగులు వేసుకుంటా అంటాడని, తులం బంగారం ఏదని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడని హరీష్‌రావు సీఎంను విమర్శించారు. ప్రశ్నిస్తే కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి సీఎం అహంకారాన్ని దించాలని పిలుపునిచ్చారు. రెండేళ్లు ఓపిక పట్టాలని, వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. జిన్నారం సమస్యలు పరిష్కరించుకుందామని చెప్పారు. రేవంత్ రెడ్డి ముస్లింలకు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని, కాబట్టి అందరూ ఏకమై కారు గుర్తు అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

### బానిస భావజాలంలో విమర్శల జోరు !

గతంలో వికీ లీక్స్ కూడా ఓ ఊపు ఊపింది. విదేశాల్లో ఉన్న ఊరూపేరు లేని కొందరు పనిగట్టుకుని ప్రపంచ దేశాల్లో ఉన్నవారిపై ఊకదంపుడు, ఊహాగాన కథనాలు రాస్తుంటారు. అవన్నీ పట్టుకుని మనదేశంలో నోరు పెద్దదిచేసి అరవడం కొందరు అలవాటు చేసుకున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్ పైనా దుమారం రేపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రధాని పేరు పదేపదే ప్రస్తావన కు వచ్చిందని చెబుతున్న వారు అందులో ఏముందో తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. ఇదంతే ఒక ఎత్తయితే దీని కారణంగానే మోడీ అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారన్న ప్రచారం చేపట్టారు. దీంట్లో రాహుల్, లెఫ్ట్ పార్టీలు ముందున్నాయి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్ లో రాహుల్ పేరు కూడా ఉంది. దానిని ఆయనగాని, ఆయనకు వంతపాడుతున్న వారు గానీ మాట్లాడడం లేదు. అందులో రాహుల్‌ను ఓ అసమర్థ నేతగా వర్ణించారు. అతను రాజకీయాలకు పనికి రాడని, అతని వల్ల ఒరిగేదేమీ లేదని తేల్చారు. దీనిని మరుగున పర్చి మాట్లాడుతున్నారు. కనీసం రాహుల్ కూడా దీనిని తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. అలాగే రాహుల్ భారత రాజకీయాల గురించి ఎప్‌స్టీన్ ఎవడు కామెంట్ చేయడానికి అన్న ప్రశ్న వేసుకోవాలి. అలాగే మిగతా వారి గురించి కూడా అతను వ్యాఖ్యానించడానికి అతని తాహతు ఏంటన్నది కూడా ముఖ్యం. ఇక ట్రేడ్ డీల్ గురించి మాట్లాడుకుంటే ట్రంప్ ఏనాడూ భారత్‌కు అనుకూలంగా వ్యవహరించ లేదు. 50శాతం సుంకాలు బాది చెవి మెలిపెట్టాడు. మాట్లాడడానికి కూడా భారత్ ప్రధానితో ఇష్టపడలేదు. అనూహ్యంగా ఆయన మారడానికి, ట్రేడ్ డీల్ కుదుర్చుకోవాలని అనుకోవడానికి కారణాలు ఉన్నాయి. ఒకటి అమెరికాలో భారత్‌కు మద్దతుగా అక్కడి నేతలు ట్రంప్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. భారత్‌తో వాణిజ్యం తెంపుకుంటే మనం మఠాష్ అవుతామని అంటున్నారు. అలాగే యూరోపియన్ యూనియన్‌తో భారత్ ట్రేడ్ డీల్ కుదుర్చుకోవడంతో ట్రంప్‌కు దిక్కుతోచకుండా పోయింది. అలాంటి ట్రంప్ టారిఫ్‌లను 18శాతానికి తగ్గించి భారత్‌తో కాళ్లబేరానికి వచ్చాడు. ఇక్కడ మోడీ ఎక్కడ ట్రంప్‌కు లొంగిపోయాడో, ఎక్కడ భారత్‌ను తాకట్టు పెట్టారో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చెప్పాలి. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా డీల్ కుదుర్చు కునేదే. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారికి దేశాం గురించి, ప్రపంచం గురించి తెలియదునుకోవాలి. రాహుల్ లాంటి విపక్ష నేత ఉన్నందుకు సిగ్గుపడాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో గట్టిగా వాణి వినిపించలేకపోవడం, అల్లరి చేసి బయటకు రావడం మాత్రమే తెలిసిన అసమర్థుడు రాహుల్. ఇలాంటి వారి వల్లనే దేశ ప్రతిష్టకు మచ్చగా మారుతోంది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ఎంతవరకైనా వెళ్తుందని ట్రేడ్ డీల్ గురించి పదేపదే చెబుతున్న వారు సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనేకరకాలుగా అందిరి పేర్లు ఉన్నాయి. వాటికి ఆధారాలు లేవు. ఓ వికృత వ్యక్తి, వ్యవభిచారి తనకు తానుగా రాసుకున్న కథలను చూపించి అంతా అక్కసు వెళ్లగక్కుతున్నారు. ముఖ్యంగా భారత విపక్షాలు ఈ విషయంలో ముందున్నారు. ఏ సందు దొరికినా మోడీని ఆడిపోసుకోవడమే పనిగా పెట్టుకున్నారు. నిజానికి పార్లమెంటులో ప్రజల సమస్యలను ప్రస్తావించి పోరాడాలన్న పట్టుదల లేని వారంతా ఎంపిలుగా ఉన్నారు. ప్రజల డబ్బును దోచేస్తున్నారు. పన్నుల రూపంలో కట్టిన డబ్బులను దుబారా చేస్తున్నారు. ఇవన్నీ మాట్లాడడానికి సమయం ఉండదు. ఇకపోతే ఎప్‌స్టీన్ లైంగిక నేరస్తుడిగా అంగీకరించి 18 నెలలపాటు జైలు శిక్షకు గురై, ప్రైవేట్ జెట్స్, ఐలాండ్స్ కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ప్రపంచ నేతలతో, కార్పొరేట్లతో సంబంధాలు నెరిపే బ్రోకర్. 2019లో రెండోసారి జైలుకు వెళ్లిన తరువాత ఆత్మహత్య చేసుకున్నాడని అమెరికా ప్రకటించింది. అయితే తమ సంబంధాలు బయటకు వస్తాయని ప్రముఖులే హత్య చేయించారన్నది అక్కడి మీడియా కథనం. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకుతాను రాసుకున్న వారి పేర్లలో మోడీ, రాహుల్, కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి, ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ పేర్లు ఉన్నాయని సమాచారం. మరి వీరందరికి సంబంధించి అందులో ఏముందో ఎవరికీ తెలియదు. ఆ సందర్భంగా జరిపిన ఇ మెయిల్స్‌లో పదేపదే ప్రధాని పేరు ప్రస్తావనకు రావడం తదితర అంశాలపై ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత కేంద్రానిదే అంటూ చిలకపలుకులు పలుకుతున్న వారికి రాజకీయ నిబద్ధత లేదనుకోవాలి. 2014 జూన్ నుంచి 2017 మే మధ్య ఎప్‌స్టీన్‌తో అనేకసార్లు మెయిల్స్, చాట్స్ చేయడంతోపాటు మూడుసార్లు స్వయంగా కలిశారు.

# గ్రామ సేవకుడా? లేక వెట్టిచాకిరీ బానిసనా?:

## పంచాయతీ అధికారుల 'నిశ్శబ్ద' మరణమృదంగంలి

**ఉత్తేజిత న్యూస్ ఫిబ్రవరి 06 సి. బెళగల్**




నేటి పరిపాలనా వ్యవస్థలో 'గ్రామ స్వరాజ్యం' అనే మాట వినిపించడానికి బాగుంటుంది కానీ, ఆ స్వరాజ్యాన్ని భుజాల మీద మోస్తున్న పంచాయతీ అభివృద్ధి అధికారులు (గ్రాణాం)/కార్యదర్శుల పరిస్థితి మాత్రం అత్యంత దయనీయంగా మారింది.

ఇటీవల ప్రకాశం జిల్లాలో పన్నుల వసూలు సాకుతో జరిగిన సస్పెన్షన్ ఉదంతం కేవలం ఒక అధికారిపై జరిగిన చర్య కాదు; అది క్షేత్రస్థాయిలో రక్తం ధారపోస్తున్న వేలాది మంది అధికారుల ఆత్మగౌరవంపై జరిగిన దాడి. 1. చట్టాన్ని హేళన చేస్తున్న ఉన్నతాధికారుల అత్యుత్సాహం ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 61 ప్రకారం.. ఇంటి పన్నును ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో విధిస్తారు. చట్టబద్ధంగా యజమానికి పన్ను చెల్లించడానికి ఏప్రిల్ 30 వరకు సమయం ఉంటుంది. కానీ, ఉన్నతాధికారులు తమ ర్యాంకులు పెంచుకోవడానికి, ప్రభుత్వం ముందు తాము గొప్పగా కనబడటానికి చట్టంలోని గడువులను తుంగలో తొక్కుతున్నారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లోనే వంద శాతం వసూళ్లు కావాలని హుకుం జారీ చేయడం అధికారుల 'అధికార దర్పానికి' పరాకాష్ట.

2. రాజకీయ చక్రబంధం – గ్రామస్థుల నిరాకరణ పన్ను వసూలు అనేది కేవలం కాగితాల మీద లెక్క కాదు, అది మనుషులతో కూడుకున్న వ్యవహారం. క్షేత్రస్థాయిలో కార్యదర్శులు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు రాజకీయ జోక్యం.

రాజకీయ ఒత్తిడి: పన్నులు వసూలు చేయడానికి వెళ్తే, స్థానిక నాయకులు "మా ఓటర్లను ఇబ్బంది పెట్టవద్దు" అని అడ్డుకుంటారు. పన్ను చెల్లించని వారిపై చర్యలు తీసుకోవాలని ప్రయత్నిస్తే, పైస్థాయి నుండి ఫోన్లతో ఒత్తిడి తెచ్చి అధికారుల చేతులు కట్టేస్తారు.

ప్రజల నిరాకరణ: గ్రామీణ ప్రాంతాల్లో పంట నష్టాలు, ఆర్థిక ఇబ్బందుల వల్ల ప్రజలు పన్ను చెల్లించడానికి నిరాకరిస్తుంటారు. "అసలు మాకు గ్రామంలో ఏం సౌకర్యాలు కల్పించారని పన్ను కట్టాలి?" అని అధికారులను నిలదీస్తారు. ప్రభుత్వానికీ, ప్రజలకూ మధ్య నలిగిపోయేది కేవలం పంచాయతీ అధికారే. రాజకీయ అండదండలు ఉన్న వారిని ఏమీ చేయలేక, సామాన్యులను ఇబ్బంది పెట్టలేక కార్యదర్శులు సతమతమవుతున్నారు.

3. మేజర్ జం మైనర్: అన్యాయమైన సమానత్వం మేజర్ పంచాయతీలలో బిల్ కలెక్టర్లు, సిబ్బంది ఉంటారు. కానీ మైనర్ పంచాయతీలలో ఉన్నది కేవలం ఒకే ఒక్క అధికారి. ఆయనే 'వన్ మ్యాన్ ఆర్మీ'.

వీధి దీపాలు, డ్రైనేజీ పూడికలు, సచివాలయ పర్యవేక్షణ, నిత్యం ఏదో ఒక కొత్త యాప్ సర్వే..ఇన్ని బాధ్యతల మధ్య, ఎటువంటి సిబ్బందీ లేని మైనర్ పంచాయతీ కార్యదర్శికి,మేజర్ పంచాయతీలతో సమానంగా టార్గెట్లు విధించడం "చేతులు కట్టేసి సముద్రంలో ఈదమన్నట్టు"కాదా? 4.బలిపీఠంపై అధికారుల ప్రాణాలులి ఈ అశాస్త్రీయమైన ఒత్తిడి అధికారుల ప్రాణాలు తీస్తోంది.హార్ట్ ఎటాక్ లు:నిరంతర జూమ్ మీటింగ్‌లు, 'సస్పెండ్ చేస్తాం'అనే బెదిరింపుల భయం మధ్య పని చేస్తూ ఎంతో మంది చిన్న వయసులోనే గుండెపోటుకు గురవుతున్నారు.రోడ్డు ప్రమాదాలు: టార్గెట్లు రీచ్ అవ్వాలనే కంగారులో, నిద్రలేని రాత్రుల వల్ల మైండ్ మొద్దుబారి, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు.కుటుంబానికి దూరం:

ఆదివారాలు, పండుగలు లేవు. కనీసం భార్యాపిల్లలతో గంట సమయం గడపలేక అధికారులు మానసిక క్షోభ అనుభవిస్తున్నారు.5.బానిసలుగా చూస్తున్న ఉన్నతాధికారులుఏసీ గదుల్లో కూర్చుని డాష్‌బోర్డులు చూసే అధికారులకు క్షేత్రస్థాయిలోని మట్టి మనుషుల కష్టాలు అర్థం కావు. కింది స్థాయి అధికారులను మనుషులుగా కాకుండా, కేవలం టార్గెట్లు పూర్తి చేసే బానిసలుగా చూడటం విచారకరం.రాజ్యాంగంలోని ఆర్టికల్ 311 ప్రకారం ఎవరినైనా శిక్షించే ముందు వివరణ కోరాలి. కానీ నేడు "టార్గెట్ కాలేదా? సస్పెండ్ చెయ్!"అనే నియంతృత్వ ధోరణి రాజ్యమేలుతోంది.

ముగింపు:అధికారులారా..మీ ర్యాంకుల వేటలో క్షేత్రస్థాయి సిబ్బంది ప్రాణాలను బలి తీసుకోకండి.రాజకీయ ఒత్తిళ్ల నుండి అధికారులకు రక్షణ కల్పించాలి.చట్ట ప్రకారం పన్నుల వసూలుకు తగిన సమయం ఇవ్వాలి.మైనర్ పంచాయతీలకు ప్రత్యేక వెసులుబాటు కల్పించాలి.

గుర్తుంచుకోండి: ఒక అధికారి ఆత్మగౌరవం దెబ్బతింటే అది మొత్తం పరిపాలనా వ్యవస్థకే పట్టిన గ్రహణం!

## రైతులకు భరోసా కల్పించిన సీఎం చంద్రబాబు






**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు. ఫిబ్రవరి 6 శుక్రవారం**

రైతులకు రాజముద్ర తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకములను పంపిణీ చేయడానికి ఎమ్మిగనూరు మండలం,కలుగొట్ల గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మీ భూమి – మీ హక్కు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.సభా వేదిక మీద ఎస్సీ బేడ,బుడగ జంగాలకు రిజర్వేషన్లు మినహాయించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వర్తింపజేసేలా సీఎం చంద్రబాబు ప్రకటన చేయడంతో ఈ సందర్భంగా టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి వినతులను స్వీకరించడానికి అధికారులు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ వినతిపత్రంను కదిరికోట ఆదెన్న అందజేశారు. హెలి ప్యాడ్ నుండి సభా స్థలం వరకు వాహనాలు స్తంభింపజేయడంతో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జిల్లా గ్రంథాలయం చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, టిడిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మాచాని సోమనాథ్, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందోలి తిరుపాలు తదితరులు కాలినడకన బయలుదేరారు. వీరిని టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# ఎమ్మిగనూరు మండలం, కలుగొట్ల గ్రామంలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన

**రీ--సర్వే పేరిట మహిళల భూహక్కుల హరణపై ప్రభుత్వానికి తుదిహెచ్చరికఈరోజే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని నేరుగా కలిసే అవకాశం ఇచ్చి సమస్యలు పరిష్కరించాలి రెవెన్యూ అధికారుల అక్రమాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యతపరిష్కారం చూపకపోతే ఆత్మహత్యలే శరణ్యం మాకు**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఫిబ్రవరి 6 శుక్రవారం మండలం, కలుగొట్ల గ్రామంలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు గారిని బాధితులైన మేము నేరుగా కలుసుకునే అవకాశం వెంటనే కల్పించాలి. రీ--సర్వే మరియు పట్టాదారు పాసుపుస్తకాల పేరుతో జరిగిన తీవ్రమైన అక్రమాల వల్ల, అసలు హక్కుదారులైన మహిళలు తమ చట్టబద్ధ భూహక్కులను కోల్పోయి నిస్సహాయ స్థితిలో నిలబడ్డారు.రీ--సర్వే పేరిట కొందరు రెవెన్యూ అధికారులు తమకు ముడుపులు ఇచ్చేవారికి భూహక్కులు కల్పిస్తూ, అసలు హక్కుదారుల హక్కులను బహిరంగంగా హరించారు. భర్తను కోల్పోయి పిల్లల భవిష్యత్తు కోసం పోరాడుతున్న మహిళల ఆస్తిని ఇతరుల పేర్లలో నమోదు చేయడం చట్టవిరుద్ధమే కాదు మానవత్వానికి అవమానం. ఫిర్యాదులు ఇచ్చినా పరిష్కారం లేదు, చర్యలు లేవు. ఇది స్పష్టమైన పరిపాలనా వైఫల్యం.నా ఆస్తిని నాకు అప్పగించి, నా భూమికి పట్టాదారు పాసుపుస్తకాన్ని తక్షణమే మంజూరు చేయాల్సిన బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదే. అక్రమాలకు పాల్పడ్డ రెవెన్యూ అధికారులపై ఇప్పుడే కఠిన చర్యలు తీసుకోవాలి.ఈరోజే బాధితులను నేరుగా కలవాలి. రీ--సర్వేలో జరిగిన ప్రతి తప్పును వెంటనే సవరించాలి. అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై శాసనాత్మక చర్యలు తీసుకోవాలి. బాధిత మహిళలకు తక్షణ న్యాయం చేయాలి. లేకపోతే, ఈ ప్రభుత్వ నిర్లక్ష్యమే మహిళలను అత్యంత ప్రమాదకర పరిస్థితుల వైపు నెట్టిందన్న ఆరోపణల నుంచి ప్రభుత్వం తప్పించుకోలేరు.ఈ అంశంలో

ఏవైనా తీవ్రమైన పరిణామాలు చోటు చేసుకుంటే, వాటికి నైతికంగా, పరిపాలనా పరంగా, రాజకీయంగా పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది.ఇది వినతి కాదు.ఇది విజ్ఞప్తి కాదు.ఇది నేడు చర్యలు తీసుకోవాలన్న బాధితుల తుది హెచ్చరిక.బాధితురాలు లలిత , కలుగొట్ల గ్రామం, ఎమ్మిగనూరు మండలం, కర్నూలు జిల్లా,

## మీ భూమి పై ఆయన ఫోటో వేసుకోవడానికి ఎవరిచ్చారు హక్కు సీఎం ఆగ్రహంతో విరుచుకుపడ్డారు



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 6 శుక్రవారం మండలం పరిధిలోని కలగట్ల గ్రామం ముఖ్యమంత్రి పర్యటన లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ మన తాత తండ్రి ల నుంచి వారసత్వం గా ఇచ్చిన భూమిపై ఫోటోలు వేసుకోవడానికి ఆయన ఎవరు. అంటూ తీవ్రస్థాయిలో ఇరుశుక్క పడ్డారు జగన్ లాంటి వారికి అవకాశం ఇవ్వకూడదని. రాజా ముద్ర తో విశిష్ట భద్రత ఫీచర్లతో కూడిన పట్టాదారు పాసుపుస్తకం ఇస్తున్నామన్నారు సీఎం తప్పుడు విధానాలతో జనం భూముల్ని కాజయాలని జగన్ చూశాడన్నారు పులివెందుల నుండి తెచ్చుకున్న మనుషులతో నీ స్థలాలు పొలాలను కొట్టేయాలని ప్రయత్నం చేసినారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందుకే రైతులపై ఇంకెవరు కన్నయ్యకుండా భద్రతతో కూడిన పాసుపుస్తకాలు ఇస్తున్నామన్నారు

# బానిస భావజాలంలో విమర్శల జోరు !

గతంలో వికీ లీక్స్ కూడా ఓ ఊపు ఊపింది. విదేశాల్లో ఉన్న ఊరూపేరు లేని కొందరు పనిగట్టుకుని ప్రపంచ దేశాల్లో ఉన్నవారిపై ఊకదంపుడు, ఊహాగాన కథనాలు రాస్తుంటారు. అవన్నీ పట్టుకుని మనదేశంలో నోరు పెద్దదిచేసి అరవడం కొందరు అలవాటు చేసుకున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్ పైనా దుమారం రేపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రధాని పేరు పదేపదే ప్రస్తావన కు వచ్చిందని చెబుతున్న వారు అందులో ఏముందో తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. ఇదంతే ఒక ఎత్తయితే దీని కారణంగానే మోడీ అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారన్న ప్రచారం చేపట్టారు. దీంట్లో రాహుల్, లెఫ్ట్ పార్టీలు ముందున్నాయి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్ లో రాహుల్ పేరు కూడా ఉంది. దానిని ఆయనగాని, ఆయనకు వంతపాడుతున్న వారు గానీ మాట్లాడడం లేదు. అందులో రాహుల్‌ను ఓ అసమర్థ నేతగా వర్ణించారు. అతను రాజకీయాలకు పనికి రాడని, అతని వల్ల ఒరిగేదేమీ లేదని తేల్చారు. దీనిని మరుగున పర్చి మాట్లాడుతున్నారు. కనీసం రాహుల్ కూడా దీనిని తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. అలాగే రాహుల్ భారత రాజకీయాల గురించి ఎప్‌స్టీన్ ఎవడు కామెంట్ చేయడానికి అన్న ప్రశ్న వేసుకోవాలి. అలాగే మిగతా వారి గురించి కూడా అతను వ్యాఖ్యానించడానికి అతని తాహతు ఏంటన్నది కూడా ముఖ్యం. ఇక ట్రేడ్ డీల్ గురించి మాట్లాడుకుంటే ట్రంప్ ఏనాడూ భారత్‌కు అనుకూలంగా వ్యవహరించ లేదు. 50శాతం సుంకాలు బాది చెవి మెలిపెట్టాడు. మాట్లాడడానికి కూడా భారత్ ప్రధానితో ఇష్టపడలేదు. అనూహ్యంగా ఆయన మారడానికి, ట్రేడ్ డీల్ కుదుర్చుకోవాలని అనుకోవడానికి కారణాలు ఉన్నాయి. ఒకటి అమెరికాలో భారత్‌కు మద్దతుగా అక్కడి నేతలు ట్రంప్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. భారత్‌తో వాణిజ్యం తెంపుకుంటే మనం మటాష్ అవుతామని అంటున్నారు. అలాగే యూరోపియన్ యూనియన్‌తో భారత్ ట్రేడ్ డీల్ కుదుర్చుకోవడంతో ట్రంప్‌కు దిక్కుతోచకుండా పోయింది. అలాంటి ట్రంప్ టారిఫ్‌లను 18శాతానికి తగ్గించి భారత్‌తో కాళ్లబేరానికి వచ్చాడు. ఇక్కడ మోడీ ఎక్కడ ట్రంప్‌కు లొంగిపోయాడో, ఎక్కడ భారత్‌ను తాకట్టు పెట్టారో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చెప్పాలి. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా డీల్ కుదుర్చు కునేదే. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారికి దేశాం గురించి, ప్రపంచం గురించి తెలియదనుకోవాలి. రాహుల్ లాంటి విపక్ష నేత ఉన్నందుకు సిగ్గుపడాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో గట్టిగా వాణి వినిపించలేకపోవడం, అల్లరి చేసి బయటకు రావడం మాత్రమే తెలిసిన అసమర్థుడు రాహుల్. ఇలాంటి వారి వల్లనే దేశ ప్రతిష్టకు మచ్చగా మారుతోంది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ఎంతవరకైనా వెళ్తుందని ట్రేడ్ డీల్ గురించి పదేపదే చెబుతున్న వారు సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనేకరకాలుగా అందిరి పేర్లు ఉన్నాయి. వాటికి ఆధారాలు లేవు. ఓ వికృత వ్యక్తి, వ్యభిచారి తనకు తానుగా రాసుకున్న కథలను చూపించి అంతా అక్కసు వెళ్లగక్కుతున్నారు. ముఖ్యంగా భారత విపక్షాలు ఈ విషయంలో ముందున్నారు. ఏ సందు దొరికినా మోడీని ఆడిపోసుకోవడమే పనిగా పెట్టుకున్నారు. నిజానికి పార్లమెంటులో ప్రజల సమస్యలను ప్రస్తావించి పోరాడాలన్న పట్టుదల లేని వారంతా ఎంపిలుగా ఉన్నారు. ప్రజల డబ్బును దోచేస్తున్నారు. పన్నుల రూపంలో కట్టిన డబ్బులను దుబారా చేస్తున్నారు. ఇవన్నీ మాట్లాడడానికి సమయం ఉండదు. ఇకపోతే ఎప్‌స్టీన్ లైంగిక నేరస్తుడిగా అంగీకరించి 18 నెలలపాటు జైలు శిక్షకు గురై, ప్రైవేట్ జెట్స్, ఐలాండ్స్ కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ప్రపంచ నేతలతో, కార్పొరేట్లతో సంబంధాలు నెరిపే బ్రోకర్. 2019లో రెండోసారి జైలుకు వెళ్లిన తరువాత ఆత్మహత్య చేసుకున్నాడని అమెరికా ప్రకటించింది. అయితే తమ సంబంధాలు బయటకు వస్తాయని ప్రముఖులే హత్య చేయించారన్నది అక్కడి మీడియా కథనం. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకుతాను రాసుకున్న వారి పేర్లలో మోడీ, రాహుల్, కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి, ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ పేర్లు ఉన్నాయని సమాచారం. మరి వీరందిరికి సంబంధించి అందులో ఏముందో ఎవరికీ తెలియదు. ఆ సందర్భంగా జరిపిన ఇ మెయిల్స్‌లో పదేపదే ప్రధాని పేరు ప్రస్తావనకు రావడం తదితర అంశాలపై ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత కేంద్రానిదే అంటూ చిలకపలుకులు పలుకుతున్న వారికి రాజకీయ నిబద్దత లేదనుకోవాలి. 2014 జూన్ నుంచి 2017 మే మధ్య ఎప్‌స్టీన్‌తో అనేకసార్లు మెయిల్స్, చాట్స్ చేయడంతోపాటు మూడుసార్లు స్వయంగా కలిశారు. టెక్నాలజీ అభివృద్ధి కోసం,

ఆ రంగంలో ప్రముఖులతో సంబంధాల కోసమే సంప్రదించానని, అతను నేరస్తుడని తెలీదని పురి చెబుతున్నారు. అప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన క్రిమినల్ గురించి ఐఎఫ్ఎస్ మాజీ అధికారికి తెలియదనడం బుకాయింపున అంటున్నారు. అయితే అందులో బిల్‌గేట్స్, ట్రంప్, క్లింటన్, హిల్లరీ క్లింటన్ ఇలా ఎందరో ప ఏర్లు ఉన్నాయి. అప్పట్లో ఏదో సందర్భంలో అతనిని కలిసే ఉంటారు. అంతమాత్రాన అతనో సచ్చీలుడిగా, అతనికి పెద్ద హోదా ఆపాదించి మనలను మనం చిన్న చేసుకోవడం దారుణం. 2017 జులైలో ప్రధాని మోడీ ఇజ్రాయిల్‌లో పర్యటించడం మినహా మిగతాదంతా అబద్ధమని, ఆ నేరస్తుడి కల్పనలని పేర్కొంటూ కేంద్రం ఖండించింది. జెఫ్రీ ఎప్‌స్టీన్ ఇ మెయిల్స్‌కు సంబంధించిన అంతర్జాతీయ కథనాలపై స్పందించడం సరికాదు. ఎవరికి వారు ఏదో ఊహించుకుని ఎప్‌స్టిన్‌ను ఆకాశానికి ఎత్తడం, అతనో దేవదూతగా భావించడం దుర్మార్గం. ఒక లైంగిక వ్యభిచారి అయిన ఎప్‌స్టిన్ గురించి తెలుసుకుంటే మంచిది. ట్రంప్, బిల్ క్లింటన్ మొదలు ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ప్రముఖుల చీకటి కోణాలను వెలుగులోకి వచ్చాయని అనుకోవడం కూడా అంతే పొరపాటు. ఇలాంటి కథనాలను వండివార్చే లెఫ్ట్ నేతలు దేశం గురించి ఆలోచిస్తే మంచిది. ముందుగా రాహుల్ పేరు ఎందుకు ప్రస్తావనకు వచ్చిందో నిలదీస్తే మంచిది. మోడీని నిందించాలనుకుంటే పార్లమెంటులో నిలదీయండి. అతని నిర్ణయాలను తిప్పికొట్టండి. పార్లమెంటులో మాట్లాడడం చేతకాని నేతలంతా జెఫ్రీ ఎప్‌స్టీన్ అనే ఓ వ్యభిచారి కథనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, అదికూడా అతను ఈ భూమ్మీద లేదు కనక వివరాలు ఇవ్వలేడు కనుక బురదజల్లడం సరికాదు.

## కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం కలుగట్ల గ్రామంలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు.



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 6 శుక్రవారం మండలం పరిధిలోని కలగట్ల గ్రామం లో సభలో సీఎం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి , మంత్రులు అనగాని సత్యప్రసాద్ , నిమ్మల రామానాయుడు , టీజీ భరత్ ఎంపీ నాగరాజు , ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# సర్వసైన్యంతో ప్రతిదాడి...!?



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవహారమంతా చేతులు కాలాక, ఆకులు పట్టుకున్నట్లే ఉంటుంది. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రసాదం విషయంలో..ఒక వ్యూహం, పద్ధతి, తెలివిలేకుండా వ్యవహరించి..ప్రత్యర్థికి పైచేయి సాధించే అవకాశాన్ని ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత వైకాపా పాలనలో తిరుమల ప్రసాదంలో జంతు కొవ్వు కలిసిందని చంద్రబాబు ఆరోపించారు. దీనిపై దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వెంకన్న భక్తులలో తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం అయింది. అయితే..తరువాత పరిణామాల్లో సుప్రీంకోర్టు జోక్యంతో సిట్ ఏర్పాటు కావడం, అది తన నివేదిక ఇవ్వడం జరిగిపోయింది. తిరుమల ప్రసాదాన్ని ఒక్క చుక్క పాలు లేకుండా తయారు చేశారని, దీనిలో కల్తీ జరిగిందని ఆ రిపోర్టులో ఉంది. వాస్తవానికి ఈ రిపోర్టుతో వైకాపాకు అధికార పార్టీ చుక్కలు చూపించాలి. కానీ..ఆశ్చర్యకరంగా..ఈ విషయంలో వైకాపానే పైచేయి సాధించింది. తప్పు చేసి కూడా జగన్ అండ్ కో దబాయింపుతో, ఎదురుదాడితో..అధికారపార్టీని నిశ్చేష్టులని చేసింది. తిరుమల ప్రసాదంలో కల్తీ జరిగిందని, జంతుకొవ్వు విషయంలో ఎటూ చెప్పలేని పరిస్థితి ఉందని నివేదక రావడంతో..ఇక వైకాపా రెచ్చిపోయింది. చంద్రబాబు తిరుమల వెంకన్న భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని, ఆయనకు తిరుపతి దేవుడిపై విశ్వాసం లేదని, హిందువులను మోసం చేశారని, చంద్రబాబు క్షమాపణ చెప్పాలంటూ వైకాపా నేతలు వీరంగాలు వేశారు. వాస్తవానికి తిరుమల ప్రసాదంలో ఘోరమైన కల్తీ ఉందని, వాడకూడని పదార్థాలు వాడారని, అదంతా అప్పటి వైకాపా పెద్దల ఆశీస్సులతోనే జరిగిందనేది తెలిసినా..వైకాపా దబాయింపులతో లడ్డూ రాజకీయాన్ని పీక్‌కు తీసుకుపోయింది. ఈ మొత్తం వ్యవహారంతో ఘోరమైన తప్పులు చేసిన వైకాపా రాజకీయంగా చంద్రబాబును ఇరకాటంలో పెట్టడంతో కూటమి ఇప్పుడు సర్వసైన్యంతో ఎదురుదాడి చేయాల్సి వచ్చింది. ఇటువంటి పరిస్థితి ఎందుకు వచ్చిందో చంద్రబాబు ఆయన కుమారుడు ఆలోచించుకోవాలి. కల్తీ వ్యవహారంలో వైకాపా చేస్తోన్న ఎదురుదాడిని మొదట్లోనే టిడిపిపెద్దలు ఆపలేకపోయారు. వారిని తక్కువగా అంచనా వేశారు. వైకాపాకు ఉన్న సోషల్ మీడియా బలంతో..అది దూసుకుపోయింది. పైగా తమ నాయకులతో ఎక్కడికక్కడ తమకు ఈ విషయంలో క్లీన్ చిట్ వచ్చిందని ర్యాలీలు చేయించింది. అంతేనా ఈ కల్తీ వ్యవహారంలో పీకలలోతు కూరుకుపోయిన భూమన కరుణాకర్‌రెడ్డి వంటి నేతలు సంప్రోషణ దీక్షలు, పాపపరిహార దీక్షలు చేశారు. వారెవ్వా...ఏమి నాటకం..ఎంత అభూత కల్పన దొంగే..ఇతరులను దొంగనట్లు..వైకాపా చేసిన రాజకీయం నభూతో..నభవిష్యత్తు అనడంలో సందేహం లేదు. ఇంత జరుగుతున్నా..టిడిపిపెద్దలు దావోస్ సదస్సు, లక్షల కోట్ల పెట్టుబడులు, అభివృద్ధి, కలెక్టర్ల సదస్సులంటూ..ఇంకా ఏమేమో చేసుకుంటూ పోయింది కానీ..వైకాపా చేస్తోన్న విష ప్రచారంపై ఏమీ చేయలేకపోయింది. కూటమి నేతల్లో కనీసం ఒక్క పెద్ద నాయకుడైనా సిట్ ఏమి రిపోర్ట్ ఇచ్చిందో..చదివారా....? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వైకాపా దూకుడు తరువాత జరుగుతోన్న నష్టాన్ని గుర్తించి అప్పటికప్పుడు ఫ్లెక్సీలు పెట్టి కొందరు నేతలు హడావుడి చేశారు. అయితే..ఎప్పుడు అవకాశం దొరుకుతుందా..అని ఎదురుచూసిన వైకాపానేతలు ఈ విషయంలోనూ రాద్ధాంతాలు చేశారు. గుంటూరులో జరిగిన రాద్ధాంతం ఇలాంటిదే. లడ్డూ విషయంలో మొదటి నుంచి కూటమి నేతలు..తప్పులు చేసుకుంటూనే వస్తున్నారు. లడ్డూ కల్తీ వ్యవహారంలో ప్రధాన పాత్ర ఉంటుందని భావించిన అనిల్‌కుమార్ సింఘాల్‌ను ఎందుకు మళ్లీ టిటిడి ఇఓగా నియమించారు. అప్పట్లో ఆయనేమీ చేశారో కూటమి పెద్దలకు తెలియదా..? ఎవరి ఒత్తిడిలకు తలొగ్గి ఆయనను అక్కడ నియమించారు. అంతేనా అప్పటి టిటిడి ఇఓ ధర్మారెడ్డి, అప్పటి ఛైర్మన్లు వై.వి.సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన అక్రమాలు తెలియవా..? వారిపై ఎందుకు గురిపెట్టలేదు. ఇవన్నీ ప్రశ్నలే. అయితే..మొదట నుంచి అనుకున్నట్లు ఇప్పుడు చేతులు కాలాక..సర్వసైన్యాన్ని దించి చంద్రబాబు ప్రతిదాడి చేస్తున్నారు. ఈ రోజు కూటమి నేతలు పవన్‌కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, బిజెపికే చెందిన మంత్రి సత్యకుమార్, టిడిపికి చెందిన మంత్రులు లోకేష్, పయ్యావుల కేశవ్,ఆనం రాంనారాయణరెడ్డి, పార్థసారధి, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ వంటి మహామహులు కలిసి వైకాపా చేస్తోన్న ప్రచారాన్ని అడ్డుకోవాలని తీర్మానించారు. తరువాత మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వైకాపా అంతు తేలుస్తామని ఎప్పటిలాగానే హెచ్చరికలు చేశారు. ఇవన్నీ ఉట్టిట్టి బెదిరింపులేనని, వైకాపా విషప్రచారాన్ని వీళ్లు అడ్డుకోలేరనే భావన టిడిపినేతల్లో, కార్యకర్తల్లో వ్యక్తం అవుతోంది. సర్వసైన్యాన్ని మొహరించారంటేనే..కూటమి ఎంత వెనకబడిపోయిందో..అర్థం చేసుకోవచ్చు.



మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు రాజముద్రతో కూడిన పట్టా పుస్తకాల పంపిణీ చేసేందుకు ఎమ్మిగనూరు మండలం కలుగొట్లకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి జనసేన పార్టీ ఎమ్మిగనూరు ఇంచార్జ్, శ్రీశైలం బోర్డు మెంబర్, య. రేఖ గౌడ్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు ఇట్లు...జనసేన పార్టీ ఎమ్మిగనూరు

# క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన...

**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ , కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఫిబ్రవరి 6 శుక్రవారం ఎమ్మిగనూరు నియోజకవర్గం, కలుగొట్లలో మీ భూమి- మీ హక్కు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి గారి పర్యటన నేపథ్యంలో కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ , కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారులు క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు తగిన భద్రతా ప్రమాణాలు కట్టుదిట్టంగా పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూల్ రేంజ్ డిఐజి , కర్నూల్ ఎస్పీ తెలియజేశారు. కలుగొట్ల హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని కర్నూల్ ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ను అందజేసి స్వాగతం పలికారు. జిల్లా పోలీసు కార్యాలయం, కర్నూలు.

# వివేకా కేసు గురించి మాట్లాడకండి సార్...!?





ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి విషయాన్ని నానబెట్టి..నానబెట్టి చివరకు చిక్కులు కొనితెచ్చుకుంటారు. గత 40ఏళ్ల ఆయన రాజకీయ చరిత్రలో ఆగమేఘాలపై దేనిపైనా నిర్ణయం తీసుకోలేదు. తన వ్యూహాలు తనకు ఉన్నాయనుకున్నా..తన వ్యూహాలే పనిచేసి తనను నాలుగుసార్లు ముఖ్యమంత్రిని చేశాయనుకున్నా..కొన్ని విషయాల్లో మాత్రం ఆయన వ్యూహాలు కాని, నానబెట్టే వైఖరితో తీవ్ర సమస్యలను, ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఆయనపై జరుగుతోన్న విషప్రచారాన్ని అడ్డుకోవడంపై ఆయన నాన్చివేత ధోరణి, అలసత్వం వల్ల రాజకీయంగా కీలకంగా దెబ్బతిన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన రెండోసారి ముఖ్యమంత్రి అయిన తరువాత రాజశేఖర్‌రెడ్డి ఆయన మందిమాగాధాలు చంద్రబాబునాయుడు వ్యవసాయం దండగన్నారు..ఉచిత విద్యుత్ ఇస్తే..బట్టలు ఆరేసుకోవడానికి తప్ప దేనికీ ఉపయోగపడదన్నారని ఆయనపై దుష్ప్రచారాన్ని చేశారు. అప్పట్లో వై.ఎస్ చేసిన వ్యవసాయం దండగన్న ప్రచారం రైతుల్లోకి, రైతు కూలీల్లోకి బాగా వెళ్లింది. ఈ ప్రచారాన్ని వై.ఎస్. ఆయన అనుచరగణం చేస్తోన్నప్పుడు చంద్రబాబు నాన్చివేత ధోరణిని అవలంభించారు. దాంతో.. తరువాత జరిగిన ఎన్నికల్లో టిడిపి ఘోరంగా దెబ్బతింది. ఆ పార్టీ పుట్టినప్పటి నుంచి ఎదుర్కొనని ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. అదొక్కటేనా.. తెలంగాణ విషయంలో, అమ్మకు చీర కొనివ్వని వాడు పిన్నమ్మకు బంగారుగాజులు చేయిస్తాడట..అన్నట్లు వై.ఎస్. విసిర వ్యంగ్యబాణాలు చంద్రబాబును, టిడిపిని ఘోరంగా దెబ్బతీశాయి. చంద్రబాబు ప్రత్యర్థులు ఒక అసత్యాన్ని, చంద్రబాబు అనని మాటలను ఆయన నోట్లోపెట్టి పదే పదే ప్రచారం చేసినా చంద్రబాబు చూస్తూనే ఉంటారు. దెబ్బలు తింటూనే ఉంటారు. వై.ఎస్ తరువాత కెసిఆర్, జగన్‌లు ఇదే ఎత్తును అందుకున్నారు. పదే పదే చంద్రబాబుపై దుష్ప్రచారాన్ని చేస్తూనే ఉన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా మారతారని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదురుచూసినా ఆయనలో మాత్రం కొంతైనా మార్పు రాలేదు. 2019 ఎన్నికలకు ముందు జగన్మోహన్‌రెడ్డి చిన్నాన్న వై.ఎస్. వివేకానందరెడ్డిని వారి బంధువులే హత్య చేస్తే..అప్పట్లో ఈ హత్యను చంద్రబాబే చేయించారని జగన్ ప్రచారం చేశారు. దీన్ని చంద్రబాబు అడ్డుకోలేకపోయారు. అప్పట్లో చంద్రబాబు ఓటమికి ఇదో కారణం. జగన్ బంధువులు వివేకానందరెడ్డిని హత్య చేయించారని, ఆ హత్య కుట్ర వెనుక పెద్దలు ఉన్నారని సీబీఐ చెబుతున్నా..ఇప్పటికీ ..అదే పాటను జగన్ పాడుతున్నా..చంద్రబాబు మాత్రం చూస్తూనే ఉన్నారు. తనపై జగన్ దుష్ప్రచారాన్ని చేయించారని ఈ రోజు జరిగిన మీడియా సమావేశంలో చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా జరుగుతోన్న తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం లోనూ జగన్ ఎదురుదాడి చేస్తున్నారని ఆయన ఆటలు సాగవని చంద్రబాబు హెచ్చరించారు. అయితే..ఆయన వివేకా కేసు గురించి ప్రస్తావించడంతో.. అప్పట్లో.. అధికారంలో ఉండీ దుష్ప్రచారాన్ని ఆపలేకపోయారు. మళ్లీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా..వివేకా కేసును తేల్చలేకపోతున్నారు. మీరే అధికారంలో ఉన్నారు కదా..వివేకా కేసును తేల్చి జగన్‌కు శిక్ష వేయించవచ్చు కదా..అనే అభిప్రాయం సాధారణ జనంలోనూ వస్తోంది. 2019 అప్పుడు అనుకుంటే..ఎన్నికల సమయం కనుక చేయంలేకపోయారనుకోవచ్చు. కానీ..ఇప్పుడు బ్రహ్మాండమైన మెజార్టీతో అధికారంలో కొనసాగుతున్నారు...పైగా కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వానికి తన మద్దతే అవసరం..మరి ఇటువంటి పరిస్థితుల్లోనైనా..వివేకా కేసును తేలిస్తే..దోషులకు శిక్షపడుతుంది కదా..? సీబీఐ పరిధిలో ఉన్న కేసులో తాను చేసేదేమీ లేదని చంద్రబాబు భావిస్తే..ఇక ఆ కేసు గురించి మాట్లాడకుంటా ఉంటేనే మంచిదని కొందరు టిడిపి కార్యకర్తలు, నాయకులు అంటున్నారు. వివేకా కేసు విషయం మాట్లాడితే..మనకే దెబ్బ..మనమేమీ చేయలేం..ఇప్పుడు మా సార్..ఏ ప్రెస్ మీట్‌లోనైనా దాన్ని గురించి ప్రస్తావిస్తున్నారు. ఆయన అలా ప్రస్తావించిన ప్రతిసారీ..మనం చేతగానితనం బయటపడుతుంది తప్ప..ఒరిగేదీమీ ఉండదని..ఇప్పటికైనా మా సార్..వివేకా కేసు గురించి ప్రస్తావించకుండా ఉంటే బాగుంటుందని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ సిన్సియర్ టిడిపి కార్యకర్త అన్నారు.

# అరెస్ట్ చేసిన విద్యార్థి యువజన సంఘాల నాయకులు వెంటనే విడుదల చేయాలి డివైఎఫ్ఐ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**




. ఎమ్మిగనూరు ఫిబ్రవరి 6 శుక్రవారం విద్యార్థి యువజన సంఘం నాయకులు అరెస్ట్ చేయడం దారుణమని డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కుటిమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయటం లేదని జాబ్ కాలండర్లు నిరుద్యోగులకు 3000/- రూ భృతి ఇస్తామని ప్రతి ఒక్క మహిళకు 1500 రూపాయలు ఇస్తామని కర్నూలు జిల్లాలో పరిశ్రామలు ఏర్పాటు చేస్తామని నిరుద్యోగులకు కళ్ళబుల్లో కబుర్లు చెప్పి కుటిమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు అన్నారు, ఇచ్చిన హామీల్లో అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు, అదేవిధంగా ఆదోనిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీని నిర్మాణం పూర్తి చేసి ప్రభుత్వ నడిపించాలి పిపిపిని రద్దు చేయాలి చేనేత పార్క్ వెంటనే పూర్తి చేసి చేనేత కార్మికులకు ఉపాధి వెంటనే కల్పించాలి, ఏ ఒక్క విద్యార్థి యువజన సంఘాలు కమ్యూనిస్టు పార్టీ నాయకులకు అనుమతి ఇవ్వకుండా వారితో సమస్యల పైన చర్చించకుండా అక్రమంగా నియంత్రణ పరిపాలన విధంగా చేస్తూ చాలా దురదృష్టకరమని అన్నారు నిజంగా ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే వాళ్ళు అయితే ఉన్న ప్రజాసంఘాల నాయకులతో కూడా సమస్యలను సంపూర్ణంగా తెలుసుకొని వాటిని పరిష్కారం అయ్యే విధంగా ఉండాల కాని ఇలా అరెస్టుల పేర్లతో విద్యార్థి విజజన సంఘాలను భయపెట్టడం అరెస్ట్ చేయడం సరైన కాదన్నారు అరెస్ట్ అయినా వారిని వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.

# టిడిపి వర్క్ షాప్ శిక్షణ తరగతులలో:

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 6 :**



విజయవాడ (మంగళగిరి) తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం లో బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది.ఈ బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ శిక్షణ తరగతులకు నందికొట్కూరు బూత్ అబ్జర్వర్ జి. నాగముని హాజరవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బూత్ అబ్జర్వార్లకు శిక్షణ తరగతులు ప్రారంభించారు అని అన్నారు.తెలుగుదేశం పార్టీ గ్రామస్థాయిలో వార్డు స్థాయిలో బలోపేతం చేయాలని ఉద్దేశంతో పార్టీ నిర్వహించిందని ఈ శిక్షణ తరగతులు బూత్ అబ్జర్వర్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ శిక్షణ తరగతులు ద్వారా మేము ఎంతో నేర్చుకున్నాము అన్నారు.మేము కష్టపడి పని చేసి తెలుగుదేశం పార్టీ గెలిపి లక్ష్యంగా ధ్రుడా నిశ్చయంతో పనిచేస్తామని అన్నారు.బూతు బూతు తిరిగి అక్కడున్న సమస్యలను తెలుసుకొని పార్టీ దృష్టికి తీసుకొని పోయి వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు.మన ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయుటకు మాకు ఎంతో సంతోషంగా ఉందని,పార్టీ మా సేవ గుర్తించి మాకు ఇచ్చిన బాధ్యతను పార్టీ గెలుపు కోసం మేము ఎల్లప్పుడూ కష్టపడి పని చేస్తామని అన్నారు.బూత్ మేనేజ్మెంట్ వర్క్ షాప్ ఈ కార్యక్రమం లో పార్వతమ్మ, పెరుగు.పురుషోత్తంరెడ్డి,శ్రీనివాసరావు,రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు మండలంలో కలగట్ల గ్రామ పరిధిలో ఏర్పాటుచేసిన మీ భూమి మీ హక్కు కార్యక్రమానికి హాజరైన గౌరవ ముఖ్యమంత్రి గ్రీవెన్స్ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**






ఎమ్మిగనూరు ఫిబ్రవరి 6 శుక్రవారం నియోజకవర్గంలో అవస్థలు పడుతున్న రైతులు వ్యవసాయ కార్మికులు అసంఘటిత రంగ కార్మికులు చేనేత కార్మికులు నిరుద్యోగులు మహిళలు వీరి సమస్యల పరిష్కారం కొరకు సాగునీరు తాగునీరు ఉపాధి మౌలిక సదుపాయాలు గిట్టుబాటు ధర తదితర అంశాలపై సిపిఎం పార్టీ ముఖ్యమంత్రి గారికి గ్రీవెన్స్ ద్వారా డిమాండ్ల పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి గోవిందు మండల కమిటీ సభ్యులు బి రాముడు ఏ సురేష్ వీరు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మరియు మండల పరిధిలో గ్రామ ప్రజలకు తాగునీరు సాగునీరు విద్యుత్ సౌకర్యం ఉపాధి సౌకర్యం పరిశ్రమల మూత వలసల నివారణ లేదు మహిళలకు భద్రత లేదు చేనేతలకు వృత్తి కరువైపోయింది రైతులు చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు మరోపక్క ఎమ్మిగనూరు మండలంలో కలుగట్ల కూలూరు తిమ్మాపురం దైవం దీన్నే పెసలు దీన్నే కందనాతి కడివెల్ల తదితర గ్రామాల్లో ఫ్లోరైడ్ వాటర్ ఇప్పటికీ ప్రజల కు తాగునీరు లేక అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు మరియు ఆయికట్టుదారులకు 21 నెంబర్ కాలువ 80 నెంబర్ కాలువ ఈ పొలాలకు సాగదీర అందగా వందలాది ఎకరాలు మిట్ట పొలాలుగా మారిపోయేని తెలిపారు మరియు ఉచిత ఇసుక ఇస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటనలు చేశారు కానీ నేడు ఒక ట్రాక్టర్ ఇసుక 3 వేల రూపాయలు అమ్ముతున్నారని తెలిపారు అదే విధంగా ఎమ్మిగనూరు నందు కార్మికులకు చేతినిండా పని దొరికే పరిశ్రమలు నేడు అన్ని పరిశ్రమలు మూతపడ్డాయని కాయలపడ్డాయని తెలిపారు ఈ పరిస్థితి వల్ల ఈ ప్రాంతంలో కార్మికులు వీరి కుటుంబాలు పోషణ సరిగలేక అప్పుల భారమై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని సిపిఎం నాయకులు తెలిపారు కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి మీ భూమి మీ హక్కు కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర మంత్రివర్యులకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ లో ఇచ్చిన డిమాండ్లను వీటికి తగిన బడ్జెట్ను కేటాయించి ఎమ్మిగనూరు అభివృద్ధిని చేయుటకు గౌరవ ముఖ్యమంత్రి బడ్జెట్ కేటాయించాలని సిపిఎం పార్టీ నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ఎం అబ్దుల్లా రవి కలప బి.గోపాల్ బసవరాజు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్, మండల టిడిపి కార్యకర్తల సమావేశంలో

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 6:**



మిడుతూరు మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం దగ్గర శుక్రవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణలో భాగంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. 2014-19 మధ్యలో కట్టిన ఇండ్లకు రావాల్సిన బిల్లుల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని గతంలో రెవెన్యూ సమస్యలను కలెక్టర్ పరిష్కరించే వారిని కానీ ప్రభుత్వం తహసిల్దారు ఆర్డీవోలకు కొన్ని అధికారాలను ఇవ్వడం జరిగిందన్నారు.రానున్న ఎన్నికల్లో మనం సత్తా చాటాలని ఎమ్మెల్యే కార్యకర్తలకు సూచించారు. గ్రీవెన్స్ అనంతరం రమేష్ రెడ్డి స్వగృహం దగ్గర కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ వారు మనపై నిందలు వేయడమే పనిగా పెట్టుకున్నారని అందరూ కలిసికట్టుగా ఉండి మనం ప్రజలకు చేస్తున్న మంచి వాటిని గురించి ప్రజలకు తెలపాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శివరామి రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,సర్పంచ్ ఎల్లయ్య,మాజీ సర్పంచ్ లు రామస్వామి రెడ్డి,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఓటమిపై ప్రశ్నించిన బీసీసీఐ..




వరల్డ్‌కప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో టీమిండియా ఓడిపోవటాన్ని ఫ్యాన్స్ ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నారు. అప్రతిహత విజయాలతో ఫైనల్ చేరిన భారత్ అలా ఎలా ఓడిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓటమికి గల కారణాలపై బీసీసీఐ రివ్యూ జరిపినట్లు సమాచారం. కోచ్ రాహుల్ ద్రావిడ్. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మలతో సమీక్షా సమావేశం నిర్వహించారని తెలిసింది.

### కోచ్ రాహుల్ ద్రావిడ్‌తో రోహిత్ శర్మ

2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో టీమిండియా ఓడిపోవటాన్ని భారతీయ క్రికెట్ ఫ్యాన్స్ ఇంకా జీర్ణించుకోలేకపోతున్నారు. ఫైనల్ మ్యాచ్ ఇచ్చిన షాక్ నుంచి ఫ్యాన్స్‌తో పాటుగా మాజీలు కూడా తేరుకోలేకపోతున్నారు. అప్పటి వరకూ అద్భుత ఆటతీరుతో అజేయంగా ఫైనల్ చేరిన జట్టు.. తుదిపోరులో ఆరు వికెట్ల తేడాతో చిత్తుకావటాన్ని ఫ్యాన్స్ మరిచిపోలేకున్నారు. పది మ్యాచ్‌లలో వరుస విజయాలు సాధించిన జట్టు.. ఆఖరిమెట్టుపై బోల్తాపడటాన్ని తట్టుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో ఫైనల్ మ్యాచ్‌లో ఓడటానికి అసలు కారణాలు ఏంటనే దానిపై బీసీసీఐ సమీక్షించినట్లు తెలిసింది. కోచ్ రాహుల్ ద్రావిడ్, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మలతో కలిసి బీసీసీఐ రివ్యూ జరిపినట్లు సమాచారం.
దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లే భారతజట్టును ప్రకటించడానికి ముందు బీసీసీఐ ఈ సమీక్షా సమావేశం జరిపినట్లు తెలిసింది. ఈ సమావేశంలో కోచ్ రాహుల్ ద్రావిడ్, బీసీసీఐ సెక్రటరీ జైషా, వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, బీసీసీఐ ట్రెజరర్ ఆశిష్ షేలర్ పాల్గొన్నట్లు సమాచారం. ఈ మీటింగ్ జరుగుతున్న సమయంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ లండన్?లో ఉన్నాడు. దీంతో రోహిత్ శర్మ సైతం వీడియో కాల్ ద్వారా రివ్యూ మీటింగ్‌కు హాజరైనట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా ఓటమిపై బీసీసీఐ పెద్దలు కోచ్ రాహుల్ ద్రావిడ్‌ను ప్రశ్నించినట్లు తెలిసింది. ఓటమికి గల కారణాల గురించి ఆరాతీసినట్లు దైనిక్ జాగరణ్ తన కథనంలో పేర్కొంది.
అయితే ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో ఓటమికి నరేంద్రమోదీ స్టేడియంలోని పిచ్ కారణమని రాహుల్ ద్రావిడ్ వివరించినట్లు తెలిసింది. అలాగే టాస్ కూడా డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా నిలిచిందని.. రాహుల్ చెప్పాడట. పిచ్ తాము ఊహించిన రీతిలో ప్రవర్తించలేదని.. అందువలనే టీమిండియా ఓడిపోయిందని బీసీసీఐకి రాహుల్ ద్రావిడ్ వివరించినట్లు సమాచారం. పిచ్ అనుకున్న విధంగా ప్రవర్తించి ఉంటే ఫైనల్‌లో ఇండియానే విజయం సాధించేదని ద్రావిడ్ వివరించాడు. మరోవైపు ప్రపంచకప్ ఫైనల్ కోసం ఉపయోగించిన పిచ్.. అప్పటికే వాడిన పిచ్. సాధారణంగా నాకౌట్ మ్యాచ్‌లకు కొత్త పిచ్‌లను ఉపయోగిస్తూ ఉంటారు. కానీ ప్రపంచకప్ ఫైనల్‌ను మాత్రం వాడిన పిచ్ మీదే నిర్వహించారు. ప్రపంచకప్ లీగ్ దశలో పాకిస్థాన్, ఇండియా మ్యాచ్ జరిగిన పిచ్‌నే.. ఫైనల్ కోసం ఉపయోగించారు. లీగ్ స్టేజ్‌లో పాకిస్థాన్ మీద విజయం సాధించిన టీమిండియా.. ఫైనల్‌లో మాత్రం బోల్తాపడింది. అదే పిచ్ మీద పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో టీమిండియా బౌలర్లు చెలరేగిపోయారు. అయితే ఫైనల్ మ్యాచ్‌లో పిచ్ స్పిన్నర్లకు సహకరిం చాలనే కారణంతో నీళ్లు తక్కువగా జల్లినట్లు తెలిసింది. అయితే టీమిండియా ప్లాన్ ఎదురుతన్నింది. టీమిండియా ఊహించి నట్లుగా పిచ్ స్పందించ లేదు. దీంతో ఆస్ట్రేలియా తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా 240 పరుగులకే కుప్పకూలింది. ఈ నేపథ్యంలో ఇదే విషయమై కూడా బీసీసీఐ పెద్దలు రాహుల్ ద్రావిడ్‌ను ప్రశ్నించినట్లు సమాచారం. బుమ్రా, షమీ మంచిగా బౌలింగ్ చేస్తున్న సమ యంలో ఇలాంటి ప్రయోగాలు ఎందుకు చేశారని ద్రావిడ్‌ను ప్రశ్నించినట్లు దైనిక్ జాగరణ్ తన కథ నంలో పేర్కొంది. అయితే టోర్నీ మొత్తం ఇదే వ్యూహంతో ముందుకు వెళ్లినట్లు ద్రావిడ్ బీసీసీఐ పెద్దలకు వివరించాడట. టీమిండియా ప్లాన్ రివర్స్ కావటంతో ఫైనల్‌లో ఆస్ట్రేలియా విజయం సాధించిం ది. 240 పరుగుల లక్ష్యాన్ని నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఆరోసారి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది.

# సీక్రెట్ చెప్పేసిన రింకూ



రాయ్‌పూర్ టీ20 మ్యాచ్‌లో టీమిండియా కుర్రాళ్లు అదరగొట్టేశారు. ఆస్ట్రేలియాను ఓడించి సిరీస్ కైవసం చేసుకున్నారు. అయితే సూర్యకుమార్ యాదవ్, జైస్వాల్, శ్రేయేస్ అయ్యర్ వంటి కీలకప్లేయర్లు ఔటైన సమయంలో రింకూ సింగ్, జితేష్ శర్మ టీమిండియాను ఆదుకున్నారు. ఈ క్రమంలోనే వందమీటర్ల సిక్స్ కొట్టాడు రింకూ సింగ్. దురదృష్టవశాత్తూ హాఫ్ సెంచరీ కొట్టకపోయినా టీమిండియా 174 పరుగులు సాధించడానికి కారణమయ్యాడు. అయితే తన పవర్ హిట్టింగ్ వెనకున్న సీక్రెట్ రింకూసింగ్ బయటపెట్టాడు. రింకూ సింగ్.. టీమిండియాలో నయా సెన్సేషన్. తన పవర్ హిట్టింగ్‌తో ఆఖరి ఓవర్లలో భారీగా పరుగులు సాధిస్తున్న రింకూ సింగ్‌ను అప్పుడే ధోనీతో పోలుస్తున్నారు. ధోనీ తరహాలో మ్యాచ్‌లను ముగించగలడంటూ బెస్ట్ ఫినిషర్ ట్యాగ్ ఇస్తున్నారు. అయితే తన పవర్ హిట్టింగ్ వెనుకున్న కారణాన్ని రింకూ సింగ్ బయటపెట్టాడు. రాయ్‌పూర్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20లో రింకూ సింగ్ సత్తాచాటాడు. 29 బంతుల్లోనే 46 పరుగులు సాధించి టీమిండియా 174 పరుగులు సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. సూర్యకుమార్ యాదవ్, శ్రేయేస్ అయ్యర్ వంటి బ్యాటర్లు విఫలమైన చోట.. రింకూ సింగ్ తన పవర్ హిట్టింగ్‌తో మెరిశాడు. ఈ మ్యాచ్‌లో నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లు కొట్టాడు రింకూ సింగ్. అయితే రింకూ సింగ్ కొట్టిన ఓ సిక్సర్ వంద మీటర్ల దూరం వెళ్లింది. టీమిండియా ఇన్నింగ్స్ 13వ ఓవర్‌లో ఈ సిక్సర్ నమోదైంది. ఆసీస్ బౌలర్ ద్వార్షుయిస్ వేసిన బంతిని రింకూసింగ్ బలంగా బాదడంతో అది కాస్తా వందమీటర్ల దూరం వెళ్లి పడింది. దీంతో ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌లో భారీ సిక్సర్ రింకూ సింగ్ పేరిట నమోదైంది.
అయితే తన పవర్ హిట్టింగ్ వెనుక ఉన్న అసలు సీక్రెట్‌ను రింకూ సింగ్ బయటపెట్టాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత జితేష్ శర్మ, రింకూ సింగ్ మధ్య ఓ చిన్నపాటి సరదా సంభాషణ సాగింది. ఈ సందర్భంగా తన పవర్ హిట్టింగ్ వెనుకున్న కారణాన్ని రింకూసింగ్ బయటపెట్టాడు. రోజూ వ్యాయామం చేయడం, మంచి ఆహారాన్ని తీసుకోవడమే తన బలానికి కారణమని రింకూ సింగ్ బయటపెట్టాడు. వీటితో పాటు తనలోని నేచురల్ పవర్ కూడా భారీ సిక్సర్లు కొట్టడంలో ఉపయోగపడుతోందని రింకూ సింగ్ వివరించాడు.
"జితేష్ శర్మతో కలిసి జిమ్ చేస్తా. మంచి ఆహారం తీసుకుంటా. బరువులు ఎత్తడం అంటే చాలా ఇష్టం. దీంతో సహజంగానే నాలో కొంచెం పవర్ ఉంది" అంటూ.. జితేష్ శర్మతో కలిసి బీసీసీఐ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో రింకూసింగ్ బయటపెట్టాడు. అలాగే గత కొంతకాలంగా ఐపీఎల్‌లో ఆడుతుండటం తనకు కలిసి వచ్చిందని రింకూసింగ్ చెప్పాడు. ఐపీఎల్ ఆడటం వలన ఒత్తిడిలో ఎలా ఆడాలనే దానిపై అవగాహన వచ్చిందని వివరించాడు. ఇక రాయ్‌పూర్‌లోని షాహిద్ వీర్‌నారాయణ్ సింగ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా 20 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా రింకూ సింగ్ 46, జితేష్ శర్మ 35 పరుగులతో రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. అనంతరం 175 పరుగుల లక్ష్యఛేదనలో బరిలోకి దిగిన కంగారూలు.. 20 ఓవర్లలో 154 పరుగులకే పరిమితమయ్యారు. ఆస్ట్రేలియా బ్యాటర్లలో మ్యాథ్యూ వేడ్ 36 పరుగులతో రాణించాడు. 16 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టిన అక్షర్ పటేల్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

# భారత్‌ను వెనక్కి నెట్టిన..





సొంతగడ్డపై బంగ్లాదేశ్ చరిత్రాత్మక విజయాన్ని అందుకుంది. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో 150 పరుగుల తేడాతో విజయం సాధించింది. న్యూజిలాండ్ మీద బంగ్లాదేశ్‌కు ఇది రెండో టెస్టు విజయం కాగా.. సొంతగడ్డపై మొదటిది. ఇప్పటివరకూ న్యూజిలాండ్‌తో 18 టెస్టులు ఆడిన బంగ్లాదేశ్.. రెండుసార్లు మాత్రమే విజయం సాధించింది. అయితే బంగ్లాదేశ్ విజయంతో టీమిండియా స్థానం దిగజారింది.
సొంతగడ్డపై బంగ్లా పులులు చెలరేగిపోయారు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో సంచలనం సృష్టించారు. 150 పరుగుల తేడాతో కివీస్ మీద గెలుపొందిన బంగ్లాదేశ్.. సొంతగడ్డపై న్యూజిలాండ్ మీద తొలి టెస్టు విజయాన్ని అందుకుంది. మొత్తంగా టెస్టుల్లో న్యూజిలాండ్ మీద బంగ్లాదేశ్‌కు ఇది రెండో విజయం. గతేడాది న్యూజిలాండ్ వేదికగా జరిగిన టెస్టులోనూ బంగ్లాదేశ్ గెలుపొందింది. మరోవైపు ఈ విజయం ద్వారా ప్రపంచ చెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో బంగ్లాదేశ్ టాప్-2లోకి వచ్చి చేరింది. రెండో స్థానంలో ఉన్న టీమిండియా మూడో ప్లేసుకు దిగజారింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ను రెండేళ్లకోసారి నిర్వహిస్తారు. రెండేళ్లపాటు మ్యాచ్‌లు నిర్వహించిన తర్వాత పాయింట్ల పట్టికలో తొలిరెండు స్థానాల్లో ఉన్నజట్లు ఫైనల్‌లో తలపడతాయి. ప్రస్తుతం 2023-25 సైకిల్ నడుస్తుండగా.. ఆడిన రెండు టెస్టులలోనూ గెలుపొందిన పాకిస్థాన్ పాయింట్ల పట్టికలో టాప్‌లో ఉంది. శ్రీలంకతో జరిగిన రెండు టెస్టులలోనూ గెలుపొందిన పాక్.. 24 పాయింట్లతో టేబుల్ టాపర్‌గా కొనసాగుతోంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న పాకిస్థాన్ మూడు టెస్టు మ్యాచ్‌లు ఆడనుంది. మరోవైపు టెస్ట్ ఛాంపియన్ షిప్ సైకిల్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లోనే విజయం సాధించిన బంగ్లాదేశ్ 12 పాయింట్లతో రెండోస్థానానికి చేరింది. మూడో స్థానంలో ఉన్న టీమిండియా ఖాతాలో 16 పాయింట్లు ఉన్నప్పటికీ మెరుగైన విజయాల శాతం ఆధారంగా బంగ్లా రెండో ప్లేసులో నిలిచింది. మరోవైపు జులైలో జరిగిన వెస్టిండీస్ పర్యటనలో రెండు టెస్టులు ఆడిన టీమిండియా.. ఒక దాంట్లో గెలిచి, మరో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. దీంతో టీమిండియా ఖాతాలో ప్రస్తుతం 16 పాయింట్లు ఉన్నాయి. అయితే సౌతాఫ్రికా పర్యటనలో టీమిండియా రెండు టెస్టులు ఆడనుంది. వీటిలో విజయం సాధిస్తే బంగ్లాను వెనక్కి నెట్టే ఛాన్సుంది. ఇక 18 పాయింట్లతో ఈ జాబితాలో ఆస్ట్రేలియా నాలుగో ప్లేసులో ఉంది. ఇండియాతో టెస్టును డ్రాగా చేసుకున్న వెస్టిండీస్ నాలుగు పాయింట్లతో ఐదోస్థానంలో ఉంది.
మ్యాచ్ సంగతికి వస్తే టాస్ గెలిచిన బంగ్లాదేశ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. అనంతరం ఓపెనర్ మహ్మదుల్ హసన్ జాయ్ 86 పరుగులతో రాణించడంతో తొలి ఇన్నింగ్స్‌లో 310 పరుగులకు ఆలౌటైంది. ఇక విలియమ్సన్ సెంచరీతో న్యూజిలాండ్ తన తొలి ఇన్నింగ్స్‌లో 317 పరుగులకు ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో శాంటో సెంచరీకి తోడు, మెహదీ హసన్ మిరాజ్ 50 పరుగులతో రాణించడంతో 338 పరుగులు చేసిన బంగ్లాదేశ్.. కివీస్ ఎదుట 331 పరుగుల టార్గెట్ నిర్దేశించింది. అయితే బంగ్లా స్పిన్నర్ తైజుల్ ఇస్లామ్ ఆరువికెట్లతో చెలరేగటంతో కివీస్.. 181 పరుగులకు న్యూజిలాండ్ ఆలౌటైంది. స్పిన్నర్ తైజుల్ ఇస్లామ్ పదివికెట్లతో చెలరేగటంతో ఈ టెస్టులో న్యూజిలాండ్ 150 పరుగుల తేడాతో చిత్తైంది. మొదటి ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు పడగొట్టిన తైజుల్ ఇస్లామ్, రెండో ఇన్నింగ్స్‌లో ఏకంగా ఆరు వికెట్లు నేలకూల్చాడు. దీంతో ఇప్పటి వరకూ న్యూజిలాండ్‌తో 18 టెస్టులు ఆడిన బంగ్లాదేశ్.. రెండో విజయాన్ని అందుకుంది.

# నా వల్లే జరిగింది..






ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకుంది. కుర్రాళ్ల జోరుతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ సొంతం చేసుకుంది. రాయ్‌పూర్ వేదికగా జరిగిన నాలుగో టీ20లో అదరగొట్టిన భారత కుర్రాళ్లు.. కంగారూలను 20 పరుగుల తేడాతో చిత్తుచేశారు. అయితే మ్యాచ్ సమయంలో ఆన్ ఫీల్డ్ అంపైర్ అనంతపద్మనాభన్.. ఇండియన్ ప్లేయర్‌కు సారీ చెప్పాడు. కారణం ఏంటంటే..
ఇండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య రాయ్‌పూర్ వేదికగా జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో ఓ ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. టీమిండియా ఇన్నింగ్స్ సందర్భంగా 14వ ఓవర్లో ఈ ఘటన జరిగింది. ఈ మ్యాచ్‌లో ఫీల్డ్ అంపైర్‌గా వ్యవహరిస్తున్న అనంత పద్మనాభన్... టీమిండియా బ్యాటర్ జితేష్ శర్మ దగ్గరకు వచ్చి క్షమాపణలు కోరాడు. అదేంటీ అంపైర్ వచ్చి ఆటగాడిని క్షమించమని కోరడం ఏమిటని సందేహపడకండి. ఆ ఓవర్లో జరిగిన ఓ ఘటన ఇందుకు కారణం.
ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో టీమిండియా బ్యాటింగ్ చేయాల్సి వచ్చింది. పది ఓవర్లలోపే 3 వికెట్లు పడిపోవటంతో యువ బ్యాటర్ జితేష్ శర్మ క్రీజులోకి వచ్చాడు. టీమిండియా యువబ్యాటర్లు రింకూ సింగ్, జితేష్ శర్మ మంచి దూకుడు మీద ఉండటంతో ఆస్ట్రేలియా కెప్టెన్ మ్యాథ్యూ వేడ్.. స్పిన్నర్ క్రిస్ గ్రన్‌ను రంగంలోకి దింపాడు. అయితే ఈ వ్యూహం వేడ్ ఆశించిన ఫలితాన్నే ఇచ్చింది కానీ గ్రీన్ వృధా చేశాడు. 14వ ఓవర్‌లో క్రిస్ గ్రీన్ వేసిన మూడో బాల్‌ను జితేష్ శర్మ భారీ షాట్‌కు యత్నించాడు. అయితే బాల్ కాస్తా బౌలర్ చేతుల్లోకి వెళ్లింది. కానీ క్రిస్ గ్రీన్ సరిగా అంచనా వేయలేకపోయాడు. దీంతో బంతి గ్రీన్‌ను దాటి నేరుగా అంపైర్‌వైపు దూసుకెళ్లి అతని చేతికి తాకింది. అయితే ఈ ఘటనలో అదృష్టవశాత్తూ అంపైర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. దీంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఆ తర్వాత కూడా దూకుడు కొనసాగించిన జితేష్ శర్మ మరుసటి బంతినే సిక్సర్‌గా మలిచాడు. మొత్తంగా 19 బంతుల్లోనే 35 పరుగులు చేసి వెనుదిరిగాడు. అయితే బాల్ తగిలిన తర్వాత అంపైర్ అనంతపద్మనాభన్ జితేష్ శర్మ వద్దకు వెళ్లి సారీ చెప్పాడు. బంతి అంపైర్‌కు తగలకపోయి ఉంటే నేరుగా బౌండరీకి వెళ్లేది. దీంతో తన కారణంగా ఫోర్ మిస్ అయ్యినందుకు అంపైర్ అనంతపద్మనాభన్ జితేష్ శర్మకు క్షమాపణలు చెప్పాడు.
ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక ఈ మ్యాచ్ విషయానికి వస్తే తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 174 పరుగులు చేసింది. రింకూసింగ్ 46, జితేష్ శర్మ 34 పరుగులు చేశాడు. ఆ తర్వాత 175 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కంగారూలను టీమిండియా స్పిన్నర్లు చుట్టేశారు. అక్షర్ పటేల్ మూడు, రవిబిష్ణోయ్ ఒక వికెట్ పడగొట్టారు. అక్షర్ ధాటికి వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయిన ఆస్ట్రేలియా చివరకు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది. దీంతో 20 పరుగుల తేడాతో విజయం సాధించిన భారతజట్టు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే కైవసం చేసుకుంది.

# సెలెక్టర్ల తీరుపై భజ్జీ సెటైర్లు






సౌతాఫ్రికా పర్యటన కోసం సెలెక్టర్లు ఎంపిక చేసిన భారత జట్లపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. టీ20లు, వన్డేలు, టెస్టుల కోసం బీసీసీఐ సెలెక్షన్ కమిటీ మూడు వేర్వేరు జట్లను ఎంపిక చేసింది. మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లను నియమించింది. అయితే చాహల్‌కు టీ20లలో కాకుండా వన్డేలలో ఎంపిక చేయడం, టెస్టుల నుంచి సీనియర్లు అయిన అజింక్యా రహానే, చెతేశ్వర్ పుజారాను పక్కనపెట్టడంపై విమర్శలు వస్తున్నాయి. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ పూర్తైన తర్వాత టీమిండియా సౌతాఫ్రికా పర్యటనకు వెళ్లనుంది. దక్షిణాఫ్రికా పర్యటనలో భాగంగా మూడు టీ20లు, మూడు వన్డేలు, రెండు టెస్టులు ఆడనుంది. ఈ నేపథ్యంలో మూడు ఫార్మాట్లకు మూడు జట్లను అజిత్ అగార్కర్ నేతృత్వంలోని జాతీయ సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసింది. వన్డేలకు రాహుల్‌ను, టీ20లకు సూర్యకుమార్ యాదవ్‌ను, టెస్టులకు రోహిత్ శర్మను ఎంపిక చేసింది. అయితే ఆశ్చర్యకరంగా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌ను టీ20లలో పక్కనబెట్టిన సెలెక్షన్ కమిటీ.. వన్డేలకు ఎంపిక చేసింది. ఈ విషయం టీమిండియా ఫ్యాన్స్‌తో పాటు మాజీలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.
2024 టీ20 ప్రపంచకప్ జూన్‌లో జరగనుంది. ఈ నేపథ్యంలో ఈ మెగాటోర్నీసన్నాహకాల్లో భాగంగా టీ20లలో చాహల్‌కు చోటు దక్కుతుందని అందరూ భావించారు. అయితే టీ20లకు పక్కనబెట్టిన సెలెక్టర్లు, చాహల్‌ను వన్డేలకు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో టీ20లలో చాహల్‌ను పక్కనబెట్టడంపై టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ స్పందించాడు. చాహల్‌ను వన్డేలకు ఎంపిక చేయడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీ20లలో యుజ్వేంద్ర చాహల్‌కు ఛాన్స్ ఇవ్వలేదు. కానీ వన్డేలకు మాత్రం సెలెక్ట్ చేశారు. ఇదెలా ఉందంటే ఓ లాలీపాప్‌ను చాహల్ చేతికి ఇచ్చి ఊరడించినట్లుగా ఉంది. నువ్వెంత రాణించినా ఈ ఫార్మాట్‌కు తీసుకోమని సెలెక్టర్లు చెప్పినట్లుగా ఉంది. మరో ఫార్మాట్లో ఛాన్స్ ఇస్తాం ఊరుకో అన్నట్లుగా ఉంది. ఇక టెస్టుల సంగతికి వస్తే పుజారా, రహానేలను సైతం పక్కనబెట్టేశారు. సౌతాఫ్రికా టూర్ చాలా సవాళ్లతో కూడుకున్నది. యువకులకు ఛాన్స్ ఇవ్వటం మంచిదే అయినా వాళ్లు తట్టుకోగలరా అనేదే ప్రశ్న.. అంటూ హర్భజన్ సింగ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. సౌతాఫ్రికా పర్యటనలో భాగంగా డిసెంబర్ పదో తేదీన టీమిండియా, సఫారీల మధ్య తొలి టీ20 జరగనుంది. ఆ తర్వాత వన్డే సిరీస్, చివరగా టెస్టు సిరీస్ జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వైట్ బాల్ క్రికెట్ నుంచి విశ్రాంతి కోరుకోవటంతో టీ20లు, వన్డేలకు వారికి రెస్ట్ ఇచ్చారు. ఇక మూడు ఫార్మాట్లకు కలిపి కేవలం ముగ్గురు క్రికెటర్లు మాత్రమే ఎంపికయ్యారు, ముఖేష్ కుమార్, శ్రేయేస్ అయ్యర్, రుతురాజ్ గైక్వాడ్‌లను మాత్రమే మూడు ఫార్మాట్లకు ఎంపిక చేశారు.

# న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన బంగ్లాదేశ్




ప్రపంచ టెస్టు క్రికెట్‌లో బంగ్లాదేశ్ జట్టు సంచలనం నమోదు చేసింది. వరల్డ్ క్రికెట్‌లో పెద్ద జట్టు అయిన న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. సొంత గడ్డపై జరిగిన మొదటి టెస్ట్ మ్యాచులో 150 పరుగుల తేడాతో ఓడించింది. దీంతో 2 మ్యాచుల టెస్టు సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రదర్శనతో ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది.
న్యూజిలాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో బంగ్లాదేశ్ సంచలనం నమోదు చేసింది. బంగ్లాదేశ్ వేదికగా జరిగిన తొలి టెస్టులో పర్యాటక న్యూజిలాండ్ జట్టును 150 పరుగుల తేడాతో చిత్తు చేసింది. దీంతో టెస్టు క్రికెట్ చరిత్రలో న్యూజిలాండ్ జట్టును రెండో సారి ఓడించింది. అయితే బంగ్లాదేశ్ గడ్డపై కివీస్‌ను ఓడించిన ఆ జట్టుకు ఇదే తొలిసారి. కాగా గతేడాది న్యూజిలాండ్ పర్యటనలోనూ బంగ్లాదేశ్ జట్టు కివీస్‌కు టెస్టుల్లో ఓటమి రుచి చూపించింది.
బంగ్లాదేశ్‌లోని సిల్‌హట్ వేదికగా జరిగిన తొలి టెస్టులో బంగ్లాదేశ్ స్ఫూర్తి దాయక ప్రదర్శన చేసింది. ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 310 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో తమ కన్నా చిన్న జట్టు అయిన బంగ్లాపై.. కివీస్ బ్యాటర్లు చెలరేగి భారీ స్కోరు చేస్తారని అంతా భావించారు. కానీ అలా జరగలేదు. బంగ్లాదేశ్ బౌలర్లు ఆకట్టుకునే ప్రదర్శన చేశారు. ఓవైపు కేన్ విలియమ్సన్ సెంచరీ (104)తో రాణించినా.. క్రమం తప్పకుండా వికెట్లు తీశారు. కేన్ మినహా.. మిగతా బ్యాటర్లందరినీ త్వరగా ఔట్ చేశారు. ముఖ్యంగా తైజులు ఇస్లామ్.. కివీస్ బ్యాటర్ల పని పట్టాడు. ఓపెనర్ లాథమ్, కెప్టెన్ విలియమ్సన్, డేరిల్ మిచెల్, ఇష్ సోదీలను ఔట్ చేశాడు. దీంతో న్యూజిలాండ్‌కు తొలి ఇన్నింగ్స్‌లో స్వల్ప ఆధిక్యం మాత్రమే దక్కింది. న్యూజిలాండ్ 317 పరుగులకు ఆలౌట్ అయింది. కేవలం 7 పరుగుల ఆధిక్యం మాత్రమే సంపాదించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో బంగ్లా బ్యాటర్లు మరింత పట్టుదలతో బ్యాటింగ్ చేశారు. శాంటో (105) సెంచరీతో చెలరేగిపోయాడు. అతడికి ముష్ఫికర్ రహీమ్ (67), మెహిదీ హసన్ మిరాజ్ (50) సహకరించారు. దీంతో బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో కన్నా ఎక్కువ పరుగులు చేసింది. 338 పరుగులు చేసింది. ఫలితంగా కివీస్ ముందు 332 పరుగుల లక్ష్యం నిలిపింది.
రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కివీస్ ఆది నుంచీ తడబడింది. ఏ దశలోనూ గెలిచేలా కనిపించలేదు. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన.. లెఫ్ట్ హ్యాండ్ స్పిన్నర్ తైజుల్ ఇస్లాం.. రెండో ఇన్నింగ్స్‌లో మరింత రెచ్చిపోయాడు. టామ్ లేథమ్ డకౌట్‌గా వెనుదిరగ్గా.. సెంచరీ హీరో కేన్ విలియమ్సన్ సైతం (11) త్వరగానే పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత కూడా బంగ్లాదేశ్ బౌలర్లు వికెట్ల వేటను కొనసాగించారు. 30 పరుగులకు 3, 46 పరుగులకు 4, 60 పరుగులకు 5, 81 పరుగులకు 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. డేరిల్ మిచెల్ మినహా మిగతా బ్యాటర్లంతా పెవిలియన్ చేరడంతో ఓటమి అంచున నిలిచింది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 7 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. చివరి రోజైన శనివారం ఆట ప్రారంభించిన కివీస్.. గంటన్నరలోపై చివరి మూడు వికెట్లు కోల్పోయింది. చివరకు 181 పరుగులకు ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన తైజుల్ ఇస్లాం.. రెండో ఇన్నింగ్సులో 6 వికెట్లు తీశాడు. దీంతో ఈ మ్యాచులో పదివికెట్లు పడగొట్టాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ ఫలితంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ 2023-2025 సైకిల్ పాయింట్ల పట్టికలో బంగ్లాదేశ్ తన స్థానాన్ని మెరుగుపర్చుకుంది. ఏకంగా రెండో స్థానానికి చేరింది. ఈ సైకిల్‌లో బంగ్లాకు ఇదే తొలి మ్యాచు కాగా.. వందశాతం విజయంతో ఆ జట్టు కొనసాగుతోంది. పాకిస్థాన్ తొలి స్థానంలో ఉంది. న్యూజిలాండ్-బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌లో భాగంగా రెండో టెస్టు డిసెంబర్ 6న ప్రారంభం కానుంది. ఢాకా వేదికగా ఈమ్యాచ్ జరగనుంది.



# షుగర్ లెవల్స్ పెరగకుండా..






క్రిస్మస్ రానే వచ్చింది. క్రిస్టియన్స్‌కి అతి పెద్ద పండుగ అయిన ఈ రోజున చాలా మంది స్వీట్స్ తింటారు. అలాంటప్పుడు షుగర్ ఉన్నవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకోండి. క్రిస్మస్, న్యూ ఇయర్‌కి షుగర్ లెవల్స్ పెరగకుండా ఇలా కంట్రోల్ చేసుకోండి.. క్రిస్మస్, న్యూ ఇయర్ బ్యాక్ టూ బ్యాక్ వస్తుంటాయి. ఈ టైమ్‌లో చాలా మంది స్వీట్స్‌తో సెలబ్రేట్ చేసుకుంటారు. అలాంటప్పుడు షుగర్ పెరిగే అవకాశం ఉంది. కాబట్టి, షుగర్ టెస్ట్ చేసుకోవడం ద్వారా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలి. షుగర్ ఉన్నవారు తమ ఆరోగ్యం పట్ల మరింత జాగ్రత్త తీసుకోవాలి. డాక్టర్ సూచించిన టైమ్‌కి ట్యాబ్లెట్స్ తీసుకోవడం, ఇన్సులిన్ తీసుకోవాలి. ఆహారం విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలి. అందులో కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

స్వీట్స్ తినే ముందు..
దీంతో షుగర్ లెవల్స్ బ్యాలెన్స్ అవుతాయి. తిన్న వెంటనే షుగర్ లెవల్స్ పెరగవు. అయితే, షుగర్ కంట్రోల్ అవ్వని వారు భోజనానికి ముందు, తర్వాత షుగర్ లెవల్స్‌ని చెక్ చేసుకోవాలి. డైట్‌లో ఏం తినాలి.. వీలైనంత వరకు రెగ్యులర్ డైట్ ఫాలో అవ్వాలి. డైట్‌లో సాధారణ కార్బోహైడ్రేట్స్ తీసుకోండి.

గ్రిల్డ్ చికెన్, చేపలు, కూరగాయలు తీసుకోవచ్చు. సలాడ్ తినొచ్చు. జంక్ ఫుడ్ అవాయిడ్ చేయడం మంచిది. హైడ్రేటెడ్.. అదే విధంగా శరీరానికి సరిపడా నీటిని తీసుకోండి. ఇది డీహైడ్రేషన్ అవ్వకుండా కాపాడుతుంది. తక్కువ కేలరీలను వినియోగిస్తుంది. చక్కెర, ఉప్పుని తగ్గిస్తుంది. శరీరం డీహైడ్రేట్ అయితే గ్లూకోజ్ కంటెంట్ స్పీడ్‌గా మీ బాడీపై ఎఫెక్ట్ చూపిస్తుంది. అందుకే షుగర్ ఉన్నవారికి ఎక్కువగా దాహం ఉంటుంది. టైమ్‌కి తినడం.. ఫెస్టివల్ సీజన్‌లో సాధారణంగా పనిలో పడి తినరు. కానీ అలా చేయొద్దు. ఇలా భోజనం మానేస్తారు. దీని వల్ల షుగర్ లెవల్స్ మారుతుంటాయి. దీంతో వికారం, విరోచనాలు కూడా అయ్యే అవకాశం ఉంటుంది.

# స్నాక్స్ ఫ్రై చేసిన నూనెని ఇలా క్లీన్ చేయండి..







మనం సాధారణంగా చాలా పదార్థాలని నూనెలో ఫ్రై చేస్తుంటాం. ఈ నూనెని మళ్ళీ వాడాలంటే అందులో కొన్ని మిగిలిన పదార్థాలు అలానే ఉండిపోతాయి. ఈ నూనెని ఎలా క్లీన్ చేయాలో ఇప్పుడు చూద్దాం.

మనం స్నాక్స్ చేసినప్పుడు గిన్నె అడుగు భాగంలో నూనె అలా ఉండిపోతుంది. దీనిని పూర్తిగా క్లీన్ చేయాలంటే కొన్ని ఈజీ టిప్స్ ఉన్నాయి. దీని వల్ల గిన్నెలో మిగిలిన నూనెని క్లీన్ చేయొచ్చు. పైగా అడుగు భాగంలోని నూనెని కూడా పూర్తిగా వాడుకోవచ్చు. అదెలానో ఇప్పుడు చూద్దాం.

కార్న్‌ఫ్లోర్.. ముందుగా కార్న్‌ఫ్లోర్ తీసుకోండి. అందులో కొద్దిగా నీరు కలిపి బజ్జీ పిండిలా చేయాలి. దీనిని మరిగే నూనెలో వేయండి. అప్పుడు అది నూనె అడుగు భాగంలోకి వెళ్ళి పిండి తాలుకూ అవశేషాలను అతుక్కునేలా చేస్తాయి. దీంతో ఈజీగా వాటిని బయటికి తీసేస్తే పదార్థాల తాలుకూ మొత్తం అవశేషాలు వచ్చేసి నూనె క్లీన్ అవుతాయి.


మిగిలిన నూనెలో.. అదే విధంగా ఇప్పుడు క్లీన్ అయిన నూనెని మనం తీసి వాడుకోవచ్చు. ఇప్పుడు అడుగు భాగంలోని నూనె కూడా వేస్ట్ అవ్వొద్దనుకుంటే అందులో ఆమ్లెట్, దోశలు వేయొచ్చు. దీని వల్ల వల్ల నూనె మొత్తం మనం వాడినట్లుగా అవుతుంది.

గిన్నెని క్లీన్ చేయండి.. ఇప్పుడు ఈ గిన్నెల్ని మనం నిమ్మరసం, సబ్బుతో కలిపి క్లీన్ చేస్తే గిన్నె మొత్తం క్లీన్ అవుతుంది. జిడ్డు కూడా ఉండదు.

ఇవి మరువొద్దు.. అయితే, ఒక్కటి గుర్తుపెట్టుకోండి. ఒకసారి వాడిన నూనెని మరోసారి ఉపయోగించకపోవడమే మంచిది. ఈ నూనెని మళ్ళీ మళ్ళీ వాడడం వల్ల ఆరోగ్య సమస్యలొస్తాయి. కాబట్టి ఫ్రై చేసేటప్పుడే తక్కువ పరిమాణంలో ఫ్రై చేయడం, చేయాలి. ఎయిర్ ఫ్రైయర్స్ వాడండి. దీని వల్ల ఎక్కువగా నూనె వేస్ట్ అవ్వొదు. నూనె పదార్థాలు ఎక్కువగా వాడడం వల్ల అధిక బరువు, కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అందుకే, వీలైనంత వరకూ ఈ ఆయిలీ ఫుడ్స్, స్నాక్స్‌కి దూరంగా ఉండడం మంచిది.

# పట్టు చీరలు ఇస్త్రీ చేసేటప్పుడు మర్చిపోవద్దు..



పట్టు చీరలు కట్టుకుంటే ఎంత బావుంటాయో అంతే అందంగా మెంటెయిన్ చేయాలి. ఇందులో భాగంగా వీటిని ఇస్త్రీ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి. ఇస్త్రీచేస్తే బట్టలు కొత్తవాటిలా మెరుస్తాయి. అందుకే పట్టు చీరలు ఎప్పటికీ కొత్తగా కనిపించాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అందులో ఐరన్ కూడా ఒకటి. ఇంట్లోనే ఇస్త్రీ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. దీంతో పట్టు చీరలు ఎప్పటికీ కొత్తవాటిలానే కనిపిస్తాయి.

లేబుల్ చెక్ చేయడం.. ముందుగా పట్టు చీరలు కొనేటప్పుడే వాటి గురించి అడిగి తెలుసుకోండి. ఇస్త్రీ చేయొచ్చో లేదో అడిగండి. లేబుల్ ఉంటే దానిని చెక్ చేయండి. దీంతో చీరలు పాడవ్వకుండా చూడొచ్చు.


కాటన్ క్లాత్.. ఏదైనా పట్టు చీరలు ఐరన్ చేసేటప్పుడు వాటిపై కాటన్ క్లాత్ ఉంచి వాటిపై నుంచి ఐరన్ చేయండి. అప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా చీరలు కూడా చక్కగా ఐరన్ అవుతాయి.

సెట్టింగ్.. అదే విధంగా ఈ చీరల్ని ఐరన్ చేసేటప్పుడు ఐరన్ బాక్స్‌లోని సిల్క్ సెట్టింగ్ చేయాలి. దీని వల్ల చీరలకి తగ్గట్టుగా ఐరన్ చేయొచ్చు. అందుకే అందులోని సిల్క్ సెట్టింగ్ చేయండి.

ముందుగా బార్డర్.. చీరలు ఎప్పుడైనా ముందుగా బార్డర్ నుంచి ఐరన్ చేయాలి. తర్వాత చీరని మధ్యలో ఐరన్ చేయండి. అలా చేయడం వల్ల చీర చక్కగా ముడతలు పోతాయి. అయితే, ఎక్కువసేపు ఒకే దగ్గర పెట్టొద్దు. చీర కొంగుని మడిచి చక్కగా ఇరన్ చేయండి. చీర కొంగులో ఇలాంటి ఎలాంటి ముడతలు లేకుండా ఐరన్ చేయండి. ఐరన్ అయ్యాక.. ఐరన్ చేశాక చీరని మడతపెట్టొద్దు. హ్యాంగర్‌కి పెట్టి వేలాడదీయండి. అంతేకానీ, డ్రాయర్‌లో పెట్టొద్దు. దీంతో ఇలా ముడతలు ఏర్పడతాయి. అదే విధంగా, వీటిని ప్లాస్టిక్ కవర్‌లో పెట్టొద్దు. దీని వల్ల తేమ వస్తుంది. కాబట్టి, అలా పెట్టొద్దు.

# పెయిన్ కిల్లర్స్ వాడే బదులు వీటిని అప్లై చేస్తే నొప్పులు తగ్గుతాయ్..







మనకి కొన్నిసార్లు విపరీతమైన బాడీ పెయిన్స్ ఉంటాయి. అవి తగ్గించేందుకు పెయిన్ కిల్లర్స్ వాడుతుంటారు. వాటి వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అవేంటో తెలుసుకోండి.

పెయిన్ కిల్లర్స్ వాడే బదులు వీటిని అప్లై చేస్తే నొప్పులు తగ్గుతాయ్.. కడుపు నొప్పి, తలనొప్పి ఇతర నొప్పులతో చాలా మంది బాధపడతారు. దీనికి అప్పటికప్పుడు రిలాక్స్ అయ్యేందుకు పెయిన్ కిల్లర్స్ వాడతారు. దీని వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. సైడ్ ఎఫెక్ట్స్ వస్తుంటాయి. అలా కాకుండా నొప్పుల నుండి రిలాక్స్ అవ్వాలంటే కొన్ని మెడిసిన్స్ కాకుండా కొన్నిసహజ పద్ధతులు వాడొచ్చు. అవేంటో తెలుసుకోండి.

అల్లం, పసుపు.. అల్లంని మెత్తగా చేసి అందులో పసుపు కలిపి అప్లై చేయాలి. దీని వల్ల యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు సహజ నొప్పి నివారణిగా పనిచేస్తాయి. మంటను తగ్గించేందుకు నొప్పిని తగ్గించడంలో ఈ రెండు బాగా పనిచేస్తాయి.

కోల్డ్ కంప్రెస్.. నొప్పి, వాపుని తగ్గించేందుకు కోల్డ్ కంప్రెస్ ఓ సాధారణ, ఎఫెక్టివ్ మార్గం. ఓ ఐస్ క్యూబ్‌ని ఓ క్లాత్‌లో చుట్టి నొప్పిని ఉన్న ప్లేస్‌లో అప్లై చేస్తే రక్త నాళాలు శాంతించి వాపు, బెణుకులు తగ్గుతాయి. దీని వల్ల తీవ్రమైన గాయాలు కూడా తగ్గుతాయి. స్కిన్ ప్రాబ్లమ్ రాకుండా ఉండేందుకు ఒక్కోసారి 15 నుంచి 20 నిమిషాల పాటు ఉంచాలి.

ఆయిల్ మసాజ్.. అరోమాథెరపీ, లావెండర్, పిప్పర్‌మెంట్, యూకలిప్టస్ వంటి ఆయిల్స్‌ని మసాజ్ చేస్తే నొప్పి, ఒత్తిడి తగ్గుతుంది. అందుకోసం మీరు ఇష్టపడే నూనె తీసుకుని నొప్పి ఉన్న చోట మసాజ్ చేయండి. దీనిని వాసన ఒత్తిడిని తగ్గిస్తుంది. దీని వల్ల నొప్పి చాలా వరకూ తగ్గుతుంది.

ఆక్యుపంక్చర్.. ఇది చైనీస్ బెస్ట్ ఆక్యుపంక్చర్.. దీని వల్ల నొప్పి తగ్గుతుంది. శరీర నరాలను శాంతపరుస్తుంది. ఇది జీవశక్తిని కూడా ఉంచుతుంది. కొన్ని సూదులలాంటి వస్తువులతో వేళ్ళపై ఒత్తిడితో ఈ పద్ధతులు నొప్పిని ఎఫెక్టివ్‌గా తగ్గిస్తాయి.

# స్పెషల్ దోశ.. చేయడం కూడా ఈజీనే..

కుట్టు కా ఆటా లేదా బుక్వీట్ పిండి ఉపవాస కాలంలో ఎక్కువగా తీసుకునే ఫుడ్. ఇది ఎంతో హెల్దీ అంతే టేస్టీ కూడా.. దీనిని తయారు చేసుకోవడం కూడా అంతే ఈజీ మరి ప్రాసెస్ ఏంటో తెలుసుకోండి. బుక్వీట్ అనేది పండ్ల విత్తనం, ఇది సోరెల్, నాట్వీడ్, ర్హుబర్బ్ లకు సంబంధించినది. నవరాత్రి ఉపవాస సమయంలో ఇది తినొచ్చు. బుక్వీట్లో మొత్తం తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉన్నాయి. ఇవి మన శరీరం యొక్క ప్రోటీన్ యొక్క బిల్డింగ్ బ్లాక్స్. ఇందులో ఫైబర్, యాంటీఆక్సిడెంట్స్, మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటాయి. దీంతో ఆరోగ్యకరమైన వంటకాలు చేసుకోవచ్చు. కుట్టు ఉపవాసం సమయంలో సాధారణ పిండికి సరైన ప్రత్యామ్నాయం, ఎందుకంటే ఇది చాలా మంచిది! కుట్టుతో మీరు ఏమి చేయాలో అని ఆలోచిస్తున్నట్లయితే, అద్భుతంగా దోస చేయొచ్చు. అదే ఎలా చెయ్యాలో ఇక్కడ ఉంది.



దక్షిణ భారత ఆహారంలో దోశ ఆరోగ్యకరమైన, తేలికపాటి, రుచికరమైనది. ఇది అల్పాహారంగా లేక భోజనం బదులు కూడా తీసుకోవచ్చు. సాధారణంగా దోశను మినపపిండి, బియ్యం పిండితో తయారు చేస్తారు. ఉపవాస వ్రతంలో తినే పిండి మరియు పదార్థాల కలయికను ఉపయోగించి దోస పిండిని తయారు చేయొ చ్చు. కుట్టు కా దోస యొక్క ఈ రెసిపీలో, లోపల పెట్టడం కోసం బంగాళాదుంప, రాక్ సాల్ట్‌తో తయారు చేస్తారు. ఈ పిండిలో అర్బీ, బుక్వీట్ పిండి, ఎర్ర కారం, పచ్చిమిర్చి మరియు ఉప్పు ఉండటం వల్ల మెత్తగా ఉంటుంది. పిండి ఉడికించి, లోపల వేయిం చిన బంగాళాదుంపతో చేసిన కూరను పెట్టి పాన్ మీద కాలుస్తారు.

తయారీ విధానం: కుట్టు కా దోస కు కావలిసిన పదార్థాలు:
పొటాటో ఫిల్లింగ్ కోసం: ఉడకబెట్టిన మూడు బంగాళాదుంపలు నెయ్యి వేయించడానికి సరిపడా, ఉప్పు రుచికి సరిపడా, అర టీస్పూన్ కారం, అర టీస్పూన్ తరిగిన అల్లం
దోశ కోసం: 5 టేబుల్ స్పూన్ల బుక్వీట్ పిండి కుట్టు, 2 టేబుల్ స్పూన్ల ఉడకబెట్టిన అర్బీ (కోలోకాసియా), ఉప్పు రుచికి సరిపడా.. అర టీస్పూన్ అజ్వైన్ (క్యారమ్ సీడ్స్), అర టీస్పూన్ కారం 1 స్పూన్ తరిగిన అల్లం, 1 స్పూన్ తరిగిన పచ్చిమిర్చి, కాచిన నెయ్యి కొంచెం.
పొటాటో ఫిల్లింగ్ తయారీ విధానం: బాణలిలో నెయ్యి వేడి చేసి, బంగాళాదుంపలను చూర్ణం చేసి మిగిలిన పదార్థాలలో కలపాలి. బంగాళదుంప మిశ్రమాన్ని లేత గోధుమ రంగు వచ్చేవరకు కొన్ని నిమిషాలు వేపాలి. వేపిన బంగాళాదుంప మిశ్రమాన్ని బయటకు తీసి పక్కన ఉంచండి.
దోశ తయారీ విధానం: ఒక గిన్నెలో, అర్బీని మాష్ చేసి పిండి మరియు ఉప్పుతో కలపండి. కొంచెం నీరు వేసి బాగా కలపాలి. అజ్వైన్, కారం, అల్లం, పచ్చిమిర్చి వేసి మళ్లీ కలపాలి. పిండి మృదువుగా జాలువారే వరకు నీటిని జోడించి, కలపండి. ఒక ఫ్లాట్ పాన్ వేడి చేసి, దానిపై కొంచెం నెయ్యి వేసి, దోస వెయ్యండి. కొన్ని నిమిషాలు ఉడికించనివండి, అంచులు క్రిస్పీగా రావాలంటే చుట్టూ ఎక్కువ నెయ్యి వెయ్యండి. ఇప్పుడు దోసను తిప్పండి మరియు మరొక వైపు ఉడికించాలి. ఇప్పుడు పైన కొంత పొటాటో ఫిల్లింగ్ కొంచెం వేసి ఉంచండి. తరువాత దోసను మడవండి. పుదీనా మరియు కొబ్బరి పచ్చడితో తింటే చాలా బాగుంటుంది.

# ముల్లంగి ఆకులు పారేస్తున్నారా..?






శీతాకాలంలో ముల్లంగి ఎక్కువగా దొరుకుతుంటుంది. ముల్లంగి పచ్చడి, పరాటాలు, సలాడ్, ముఖ్యంగా సాంబార్ ముల్లంగి వేస్తే.. చాలా ఇష్టంగా తింటారు. చాలామంది ముల్లంగి దుంపను వంటకు వాడి.. ముల్లంగి ఆకులను చెత్తగా భావించి బయట పారేస్తూ ఉంటారు. మీరూ ఈ కోవకు చెందితే.. పెద్ద తప్పు చేస్తున్నట్లే. ముల్లంగి ఆకుల్లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఈ ఆకుల్లో విటమిన్ కె, విటమిన్ సి, ఐరన్, మెగ్నీషియం, ఫోలేట్, కాల్షియం వంటి పోషకాలు నిండి ఉంటాయి. ముల్లంగి అకుల రుచి కూడా అద్భుతంగా ఉంటాయి. ముల్లంగి ఆకులతో పప్పు, కర్రీ, పరాటా, ముల్లంగి ఆకులు ఆలూ కర్రీ ఇలా రకరకాలు వండుకోవచ్చు. ముల్లంగి ఆకులు మన ఆహారంలో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు అంటున్నారు.

ముల్లంగి ఆకుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. పేగుల కదలికలను సులభతరం చేస్తుంది. మలబద్ధకం, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి రక్షిస్తుంది. మీరు జీర్ణ సమస్యల కారణంగా ఇబ్బంది పడుతుంటే.. మీ డైట్‌లో ముల్లంగి ఆకులను కచ్చితంగా చేర్చుకోండి.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. శీతాకాలంలో రోగనిరోధక శక్తి కొంత మందగిస్తుంది. దీనికారణంగా.. జలుబు, ఫ్లూ, ఇన్ఫెక్షన్లు ఎక్కువగా దాడి చేస్తాయి. ముల్లంగి ఆకుల్లో విటమిన్ సి ఉంటుంది. విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. ఈ సీజన్‌లో ఇమ్యూనిటీని బూస్ట్ చేసుకోవడానికి.. డైట్‌లో ముల్లంగి ఆకులు చేర్చుకోండి. లో బీపీ ఉన్నవారు.. వారి డైట్‌లో ముల్లంగి ఆకులు చేర్చుకుంటే మేలు జరుగుతుందని నిపుణులు అంటున్నారు. ముల్లంగి ఆకుల్లో సోడియం ఉంటుంది. ఇది రక్తపోటును స్థిరీకరించడానికి తోడ్పడుతుంది.

డయాబెటిస్ ఫ్రెండ్లీ.. డయాబెటిస్ పేషెంట్స్ ముల్లంగి గొప్ప డైట్ ఆప్షన్ అని నిపుణులు అంటున్నారు. ముల్లంగి ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. దీనిలో ఫైబర్ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ ఉంచుతాయి.

# మీకేం తెలుసు




ఈమధ్యనే మెగా ఇంటికి ఇద్దరు వారసులు వచ్చిన విషయం తెల్సిందే. రామ్ చరణ్ – ఉపాసన రెండోసారి ట్విన్స్‌కి జన్మనిచ్చారు. దీంతో మెగా ఫ్యామిలీ ఇంట పండుగ వాతావరణం నెలకొంది. సోషల్ మీడియా మొత్తం చరణ్–ఉపాసనకు శుభాకాంక్షలు చెప్పారు. కానీ, కొంతమంది మాత్రం చిరంజీవిపై విమర్శలు గుప్పించారు. మనవడు పుట్టేసరికి చిరు హాస్పిటల్ వద్ద హడావిడి చేశారని, క్రాకర్స్ కాల్చి సందడి చేశారని.. అదే మనవరాలు క్లింకార పుట్టినప్పుడు ఇదంతా ఏమైంది.. కేవలం మనవడు పుడితేనే హ్యాపీనా అంటూ పోస్టులు పెట్టారు.

తాజాగా ఆ పోస్ట్ పై లావణ్య స్పందించింది. చిరంజీవి ఎలాంటివారో తెలియనప్పుడు ఆయన గురించి మాట్లాడవద్దని తెలిపింది. ఆయనలా ఏ పురుషుడు కూడా ఉండరు అని చెప్పింది. 'నేను సాధారణంగా ఇలాంటి ట్వీట్‌లను పట్టించుకోను. వాటిని నా టైమ్‌లైన్‌లో అలా వదిలేస్తాను. కానీ, మీ నుండి ఇలాంటిది నేను ఊహించలేదు.. ఈ ట్వీట్ చాలా అసభ్యకరంగా ఉంది, ఇది నిజంగా సంతోషకరమైన క్షణాన్ని అసహ్యకరమైనదిగా మార్చింది. ఆయన తన కుటుంబంలోని మహిళలతో, ముఖ్యంగా తన మనవరాళ్లతో ఎలా ప్రవర్తిస్తారో మీకు స్పష్టంగా తెలియదు. ఆయన చేసే దానిలో 1% కూడా చాలామంది పురుషులు చేయరు. కాబట్టి మీకు నిజంగా తెలియని వ్యక్తుల గురించి వ్యాఖ్యానించకపోవడమే మంచిది' అంటూ ఫైర్ అయ్యింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ పోస్ట్ చూసిన మెగా ఫ్యాన్స్ మెగా కోడలు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఎంతైనా మెగా ఫ్యామిలీ కదా అంటూ కామెంట్స్ పెడుతున్నారు.

లావణ్య త్రిపాఠి.. చిరంజీవి తమ్ముడు నాగబాబు కుమారుడు వరుణ్ తేజ్ ని ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ జంటకు గతేడాది ఒక బాబు జన్మించాడు. అతనికి వాయువ్ తేజ్ అని పేరు పెట్టారు. పెళ్లి తరువాత ఒక వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన లావణ్య ప్రస్తుతం తల్లి బాధ్యతలను నిర్వర్తిస్తోంది. ఆమె నటించిన 'సతీ లీలావతి' సినిమా విడుదల కావాల్సి ఉంది. మరి ముందు ముందు సినిమాలు చేస్తుందా.. ? ఆపేస్తుందా..? అనేది తెలియాల్సి ఉంది.

# వ్యాఖ్యలు వైరల్





దర్శక ధీరుడు రాజమౌళి గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగు సినిమాను ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తిగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆయన సినిమాలు, అందులోని విజువల్స్ చూసి అందరూ జక్కన్నను ఇండియన్ జేమ్స్ కామెరూన్ అని పిలుస్తారు. ప్రస్తుతం మహేష్ బాబు హీరోగా రాజమౌళి.. వారణాసి చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న విషయం తెల్సిందే. ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా కనిపించనున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

రాజమౌళి సినిమా అంటే ఒకపక్క షూటింగ్ జరుగుతూ ఉంటుంది.. ఇంకోపక్క ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టేస్తారు. వారణాసికి కూడా అదే చేశారు. వారణాసి టైటిల్ రివీల్ చేసిన వెంటనే హాలీవుడ్ మీడియాకు చిత్రబృందం కొన్ని ఇంటర్వ్యూలు ఇచ్చింది. అందుకు సంబంధించిన ఫోటోలు అప్పట్లో బాగా వైరల్ అయ్యాయి. తాజాగా ఆ ఫుల్ ఇంటర్వ్యూలు రిలీజ్ అయ్యాయి. ఈ ఇంటర్వ్యూలలో రాజమౌళి, మహేష్ బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రా.. వారణాసికి సంబంధించిన ఎన్నో ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.

ఒక ఇంటర్వ్యూలో రాజమౌళి.. వారణాసి సినిమాను అవతార్ తో పోల్చడంపై స్పందించారు. విజువల్స్ పరంగా వారణాసి.. అవతార్ లా ఉండబోతోందని వార్తలు వచ్చాయి. దానిపై జక్కన్న మాట్లాడుతూ.. 'జేమ్స్ కామెరూన్ లాంటి వ్యక్తితో నన్ను పోల్చడం నాకు చాలా గౌరవంగా ఉంది. కానీ, ఆయనతో నన్ను పోల్చకండి. ఆయన ఒక శిఖరం లాంటివారు. ఒక మాస్టర్.. నేను ఇంకా నేర్చుకుంటున్న విద్యార్థినే' అని తెలిపారు. అంతేకాకుండా వారణాసి గురించి మాట్లాడుతూ.. 'ఈ సినిమా కోసం మేము చాలా కష్టపడుతున్నాం. వారణాసి నిడివి 3 గంటల 20 నిముషాలు ఉంటుంది. అంతసేపు ప్రేక్షకుడిని థియేటర్ లో కూర్చోబెట్టాలి. 3 నిముషాలు బోర్ కొట్టించినా ప్రేక్షకుడు ఫోన్ పట్టుకుంటాడు. అందుకే చాలా జాగ్రత్తగా ఎక్కడా బోర్ కొట్టనివ్వకుండా తెరకెక్కిస్తున్నాం. ప్రతి సీన్ కొత్త అనుభూతిని ఇస్తుంది' అని చెప్పారు.



# యాక్షన్ థ్రిల్లర్

యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ కథానాయ కుడిగా నటిస్తున్న సరికొత్త యాక్షన్ థ్రిల్లర్ 'తక్షకుడు'. గతంలో 'మిడిల్ క్లాస్ మెలోడీస్' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాన్ని అందించిన దర్శకుడు వినోద్ అనంతోజు, ఆనంద్ దేవరకొండ కాంబి నేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా టీజర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది. టీజర్ చూస్తుంటే ఇది పక్కా రివెంజ్ డ్రామాగా కనిపిస్తోంది. పెళ్లయిన రోజే తన కుటుంబాన్ని కోల్పో యి, తీవ్ర గాయాలతో అడవిలో పడి ఉన్న యువ కుడిని స్థానికులు కాపాడటం, ఆ తర్వాత తన పతనానికి కారణమైన వారిపై అతను తీర్చుకునే ప్రతీకారమే ఈ చిత్ర కథాంశమని అర్థమవుతోంది. ఈ సినిమాలో ఆనంద్ దేవరకొండ మునుపెన్నడూ లేని విధంగా చాలా ఇంటెన్స్ మరియు సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తున్నాయి. ఇక 'లాపతా లేడీస్' ఫేమ్ నితాన్షీ గోయల్ ఈ చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతుండగా, కాలకేయ ప్రభాకర్ కీలకమైన నెగటివ్ రోల్‌లో నటిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం నేరుగా నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగుతో పాటు ప్రధాన భారతీయ భాషల్లో విడుదల కానుంది. ప్రస్తుతం ఈ టీజర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినిమాపై అంచనాలను పెంచుతోంది.





# రిలీజ్ డేట్

యంగ్ హీరో శర్వానంద్ నటిస్తున్న స్పోర్ట్స్ యాక్షన్ చిత్రం 'బైకర్' కొత్త విడుదల తేదీని చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాను ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ మంగళవారం వెల్లడించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. "ఇంజిన్ స్టార్ట్ అయింది. ట్రాక్ సిద్ధంగా ఉంది. ఇక అతడిని ఆపలేరు" అంటూ క్యాప్షన్ జోడించింది.

వాస్తవానికి ఈ చిత్రాన్ని గత ఏడాది డిసెంబర్ 6న విడుదల చేయాలని ముందుగా భావించారు. అయితే, ప్రేక్షకులకు ఒక సాధారణ సినిమాను కాకుండా, మునుపెన్నడూ చూడని గొప్ప అనుభూతిని అందించాలనే ఉద్దేశంతో సినిమా విడుదలను వాయిదా వేస్తున్నట్లు గతేడాది నవంబర్‌లో మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రాన్ని 3ఐ, 4ఐశ వంటి అధునాతన ఫార్మాట్లలో కూడా విడుదల చేయనున్నట్లు తెలిపారు.

అభిలాష్ కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శర్వానంద్ ఒక ప్రొఫెషనల్ బైక్ రేసర్‌గా కనిపించనున్నారు. సినిమాలోని రేసింగ్ సన్నివేశాలు, స్టంట్స్ ప్రేక్షకులకు థ్రిల్లింగ్ అనుభూతిని ఇస్తాయని చిత్ర యూనిట్ చెబుతోంది. వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న ఈ సినిమాలో శర్వానంద్‌కు జోడీగా మాళవిక నాయర్ నటిస్తోంది. బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ చిత్రానికి జిబ్రాన్ సంగీతం అందిస్తుండగా, జె. యువరాజ్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. 90వ దశకం, 2000ల ఆరంభం నాటి మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంలో మూడు తరాల కుటుంబ కథగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు.

# మూడో తరం

తెలుగు సినీ యవనికపై విప్లవ కేతనం ఎగరేసిన వ్యక్తి రెడ్ స్టార్ మాదాల రంగారావు వెండితెరపై విప్లవశంఖం పూరించి, యువతరం థియేటర్ల వైపు కదిలేలా చేశారాయన. నటుడిగానే కాకుండా నిర్మాతగానూ తన సత్తాను చాటారు. విప్లవశంఖం, యువతరం కదిలింది, ఎర్రమల్లెలు, మహాప్రస్థానం, విప్లవ శంఖం, నవోదయం, ప్రజాశక్తి' వంటి ఎన్నో విప్లవాత్మక చిత్రాలలో ఆయన నాయకుడిగా నటించారు. విశేషం ఏమంటే వైద్యవృత్తిని చదివినా ఆయన కుమారుడు మాదాల రవి సైతం తండ్రి బాటలో నటుడిగా మారారు. 'నేను సైతం, మా ఇలవేల్పు, బ్రోకర్ 2, పంచముఖి' వంటి చిత్రాలలో నటించారు. కొన్ని సినిమాలను నిర్మించారు. ఇప్పుడు మాదాల కుటుంబం నుండి మూడో తరం హీరో వెండితెరపైకి వస్తున్నాడు. విదేశాలలో ఎం.బి.ఎ. విద్యను అభ్యసించిన మాదాల రవి తనయుడు సన్నీ హీరోగా పరిచయం అవుతున్నాడు.

'ఓ టార్చర్ ప్రేమ' అనే సినిమాలో కథానాయకుడిగా నటిస్తున్నాడు. ఈ సందర్భంగా పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ, 'మా మాదాల రంగారావు గారి మనవడు, మాదాల రవి కుమారుడు మూడోతరం హీరో సన్నీ మాదాల హీరో గా పరిచయం అవుతున్నాడు. తాత మార్గం, తండ్రి మార్గం విప్లవం అయితే మూడోతరం హీరో సన్నీ మాదాల ప్రేమ మార్గం ని ఎన్నుకున్నాడు. 'ఓ టార్చర్ ప్రేమ' అనే అద్భుతమైన ప్రేమ కథ చిత్రంతో వస్తున్నాడు. రచన దర్శకత్వం అనేది మేం చాలా చిత్రాలకి వహించాం, కానీ దర్శకుడు శ్రీకర్ కృష్ణ మన దాసరి నారాయణ రావు గారి రీతిలో రచన, దర్శకత్వంతో పాటు నిర్మాణం కూడా అందించాడు. ఈ చిత్రం విజయవంతం కావాలని



# ప్రశంసలు

సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మాణంలో విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎంఎం నాయుడు దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'సుమతి శతకం'.అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటించిన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఈనెల 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తెలుగు రాష్ట్రాల్లో మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. సీరియల్స్, బిగ్‌బాస్ ద్వారా ప్రతి ఇంట్లో ఒకరిగా అందరికీ పరిచయమైన అమర్దీప్ రవితేజ అభిమాని అని అందరికీ తెలిసిన విషయమే. ఈ చిత్రానికి సంబంధించిన కంటెంట్ చూసిన రవితేజ స్పందిస్తూ... "అమర్దీప్, నీ సినిమా సుమతీ శతకం చిత్ర టీజర్, ట్రైలర్ ఇంకా ఇతర కంటెంట్ చూడడం జరిగింది. నాకు బాగా నచ్చింది. ఈ సినిమా మంచి విజయం సాధించాలని, నీ భవిష్యత్తు అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు. జీరో కట్స్‌తో యు/ఎ సర్టిఫికెట్, సెన్సార్ బోర్డు నుండి ప్రశంసలు రావడం మరొక ప్రత్యేకమైన విషయం. చాలా రోజులు తరువాత ఫీల్ గుడ్ సినిమాను చూస్తున్నామని సెన్సార్ అభిప్రాయపడింది. ఈ చిత్రాన్ని ఓవర్సీస్‌లోని నార్త్ అమెరికాలో వైబ్రంట్ సినిమాస్, అమెరికాలోని డల్లాస్‌లో రవి కొల్లిపార, జై పాకాల విడుదల చేయనున్నారు.





# క్రేజీ కాంబో



కోలీవుడ్ స్టార్ ధనుష్ హీరోగా రాజ్ కుమార్ పెరియస్వామి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇది ధనుష్ కెరీంలో 55వ సినిమా. త్వరలోనే రెగ్యులర్ షూట్‌కి వెళ్లనుంది. సినిమాలో నటించే ప్రధాన నటీనటులు, టెక్నీషియన్స్ వివరాలను మేకర్స్ వెల్లడిస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా ఓ క్రేజీ అప్డేట్ అందించారు. ధనుష్ సినిమాలో సాయి పల్లవి, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నట్లు చిత్ర బృదం ఇటీవల ప్రకటించింది. ఇందులో ప్రముఖ మలయాళ నటుడు మమ్ముట్టి కూడా భాగమైనట్లు అధికారికంగా వెల్లడించింది. "బిగ్ వీ ఒక కథను ఎంచుకుంటే, అది చరిత్రగా మారుతుంది. మెగాస్టార్ మమ్ముట్టి గారిని స్వాగతించడానికి మేము చాలా ఉత్సాహంగా ఉన్నాము. గౌరవంగా భావిస్తున్నాము. థాంక్యూ మమ్ముట్టి సార్" అని సోషల్ మీడియాలో మేకర్స్ పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాతలతో ఆయన కలిసి దిగిన ఫోటోలను పంచుకున్నారు.

మమ్ముట్టి రాకతో ధనుష్ 55వ సినిమా మరింత క్రేజీగా మారిందని చెప్పాలి. ఇద్దరు నేషనల్ అవార్డు విన్నింగ్ యాక్టర్స్ కలిస్తే, బాక్సాఫీస్ షేక్ అవ్వడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. మాలీవుడ్ సీనియర్ హీరోలలలో ఒకరైన మమ్ముట్టి.. గత కొన్ని దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తున్నారు. విభిన్నమైన పాత్రలు, వైవిధ్యమైన సినిమాలతో మెప్పించారు. క్యారక్టర్ నచ్చితే ఇతర హీరోల సినిమాల్లోనూ నటించడానికి మమ్ముట్టి రెడీగా ఉంటారు. ఇప్పుడు 'ఐ 55' చిత్రానికి సైన్ చేశారంటే, కచ్చితంగా ఆయన పాత్ర స్పెషల్ గా ఉంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

వాస్తవ సంఘటనల ఆధారంగా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా సినిమా రూపొందనుందని టాక్. 'అమరన్' తర్వాత రాజ్ కుమార్ పెరియ స్వామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మూవీ ఇది. ధనుష్, మమ్ముట్టి, సాయి పల్లవి, శ్రీలీల వంటి స్టార్ కాస్టింగ్ నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. వుండర్‌బార్ ఫిల్మ్స్ బ్యానర్ లో ధనుష్ స్వీయ నిర్మాణంలో ఈ సినిమా రూపొందుతోంది. సాయి అభ్యాంకర్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.